నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 03 జులై 2023
1

సందర్శకులను కాపాడిన గంగపుత్రులు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గోదావరి నదిలోవరంగల్ జిల్లా నుండి వచ్చిన భక్తులు ఆదివారం గోదావరి నదిలో స్నానం చేస్తుండగాఒకేసారి నలుగురు మునిగిపోతుండగాఅక్కడే ఉన్న గంగపుత్రుడు గమనించినరేష్ 16 సంవత్సరాల యువకుడులోతుగా వెళ్లడంతోఅతనితో పాటు మరో ముగ్గురినికాపాడి ఒడ్డుకు చేర్చారుకాపాడిన గంగపుత్రులుగోరా శ్రీకాంత్ దేవయ్య, పానం రాజు రమేష్‌ను పలువురు అభినందించారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల శివారులో చేపట్టిన సదరు మడుగు కల్వర్టు పనుల్లో గుత్తేదారు వేగం పెంచి, నాణ్యత ప్రాణాలు పాటించాలని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు ఆదేశించారు. ఆదివారం ఎంపీపీ తన బృందంతో వెళ్లి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. సదరు మడుగుపై కల్వర్టు నిర్మాణం పనుల కోసం గతేడాది డీఎంఎఫ్టీ ద్వారా రూ.24 లక్షలు మంజురైనట్లు తెలిపారు.ఈ నిధులతో 250 మీటర్ల పొడవుతో కల్వర్టు నిర్మాణం జరగనుందన్నారు.ఈ కల్వర్టు నిర్మాణంతో సమీపంలోని పొలాలకు రైతులు, తాళ్లకు వత్తిరీత్యా గితకార్మికులు నిత్యం వెళుతుంటారని చెప్పారు. కల్వర్టు నిర్మాణం కావడంతో మంథని మండలంలోని గోపాల్ పూర్, చిన్న ఓదాల గ్రామాల ప్రజలు సైతం మానేరు గుండా ప్రయాణం సాగిస్తున్నారు.

గిరిజనుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

4,06,369 ఎకరాలకు ఒకేసారి హక్కు పత్రాలు అందజేత

మంత్రి సత్యవతి రాథోడ్

తెలంగాణ ఉన్నంత కాలం జనం గుండెల్లో కేసీఆర్ : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



అన్ని రంగాల్లో అత్యధిక ప్రాధన్యనిచ్చి సీఎం కేసీఆర్ గిరిజనుల ఆత్మబంధువుగా నిలిచాడని రాష్ట్ర గిరిజన, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ గ్రేన్ మార్కెట్ యార్డు లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అటవీ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్, 3146 తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి స్వపరిపాలనకు అవకాశం ఇచ్చి ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. జీపీ భవనాలకు రూ.600ల కోట్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. ఎన్నో యేండ్లగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు నేడు హక్కు పత్రాలు అందజేసి కేసీఆర్ గిరిజన పక్షపాతిగా నిలిచాడన్నారు. ప్రత్యేకంగా గురుకులాలను ఏర్పాటు చేసి గిరిజన బిడ్డలకు చదువుకొనే అవకాశం ఇచ్చాడని తెలిపారు. రైతుబంధు, గిరివికాసం, వ్యవసాయ భూములకు త్రీఫేస్ కరెంట్, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్ వంటి ఇలా పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలను అందజేస్తు న్నారన్నారు. దేశంలోనే అన్ని రంగాల్లో తెలంగాణ ముందు వరసలో నిలిచిందని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గం లో రూ.75 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లను వేశామని, మరో రూ.25 కోట్లతో ప్రతి తండాకు బీటీ రోడ్డు నిర్మించి రవాణ సదుపాయం కల్పిస్తామని హామీనిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ జనం గుండెల్లో ఉంటాడని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దాడన్నారు. ఇటీవల కేసీఆర్ ప్రభుత్వం ఆనాటీ కాలంలో చేపట్టిన అభివృద్ధి ఘనతను దక్కకుండా కుట్రలు చేస్తున్నా రన్నారు. కొందరి ఈ పెచ్చి ప్రేళాపనలను ప్రజలు తిప్పికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో 4,430 ఎకరాలకు మాత్రమే పంపిణీ చేయగా నేడు కేసీఆర్ ప్రభుత్వం 3271 మందికి 7737 ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. హక్కు పత్రాలు ఇవ్వడమే కాదు 11,800 ఎకరాలకు రైతు బంధు పథకం పెరిగిందన్నారు. హక్కు పత్రం ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు, బీమా వర్తింపజేస్తున్నారని తెలిపారు. కేవలం నర్సంపేటలోనే 98 శాతం హక్కు పత్రాలు ఇచ్చిన ఘనత దక్కిందన్నారు. పోడు సాగు చేసుకుంటున్న ఇతర కులాలకు చెందిన వారి సమస్యలు కూడా పరిష్కారం కానుందని తెలిపారు. ప్రతి తండాకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు సదుపాయం కల్పిస్తున్నామని, గిరిజన గురుకులాలను, సైనిక్ స్కూల్‌ను తీసుకొచ్చి విద్యా అవకాశాలను మెరుగుపర్చామన్నారు. గిరిజనులు, ఆదివా సీలు కేసీఆర్‌కు ఆశీస్సులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య, ఐటీడీఏ పీవో, ఆర్డీవో శ్రీనివాసులు, మాజీ ఎంపీ అజ్మీర సీతారామ్ నాయక్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, నల్లబెల్లి, చెన్నారావుపేట జడ్పీటీసీలు పెద్ది స్వప్న, పత్రి నాయక్, ఖానాపురం, నల్లబెల్లి ఎంపీపీలు వేములపల్లి ప్రకాశ్‌రావు, ఊడ్గుల సునిత, రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, అటవీశాఖ రేంజ్ అధికారి రమేష్, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు మేడారానికి మంత్రుల రాక

ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- తాడ్వాయి



పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి నేడు సోమవారం మేడారానికి, జిల్లా ఇన్‌చార్జి గిరిజన సంక్షేమ, స్త్రీ- శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత వస్తున్నట్లు ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఆదివారం తెలిపారు. వీరి చేతుల మీదుగా ఉదయం 10:30 గంటలకు ఆదివాసి గిరిజన రైతులకు పోడుపట్టాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,కో ఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్‌లు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, డీసీసీబీ డైరెక్టర్‌లు, పార్టీ సీనిర్ నాయకులు, పార్టీ శ్రేణులు అందరూ తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.



స్థలాన్ని ఐటీడీఏ పీవో అంకిత్ పరిశీలన

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి నేడు మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ మాలోత్ కవిత, ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు మేడారంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు వస్తున్న క్రమంలో సంఘటన స్థలాన్ని ఐటీడీఏ పీఓ అంకిత్ ఆదివారం పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట డీడీ పోచం రాజకుమార్ ఏటిడిఓ దేశం, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



దేవాలయానికి రూ.21 వేల విరాళం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన పోచమ్మ తల్లి దేవాలయానికి ఆదివారం కొమ్మెర రామ్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర విజేందర్ రెడ్డిలు రూ.21 వేల విరాళాన్ని పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనాల రాజమౌళి, గుర్రం తిరుపతి గౌడ్, బోయిని సాంబయ్య ముదిరాజ్, చిలుమోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి గ్రామానికి చెందిన కే శ్రీలతకు మంజూరైన రూ.18000 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్, గణపురం సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీ నరసింహారావు అందజేశారు. స్థానిక సర్పంచ్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంజూరు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పోట్ల కిష్టయ్య, ఉపసర్పంచ్ అనగాని మల్లేష్, యూత్ అధ్యక్షుడు పోట్ల భరత్ తదితరులు ఉన్నారు.



లబ్ధిదారుకు సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రానికి చెందిన షఫీయాకు మంజూరైన రూ.16,000 విలువైన సీఎం సహాయ నిధి చెక్కును ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం కాంగ్రెస్ నేతలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్, ఎంపిటీసీ అకుతోట సుధాకర్, సీనీయర్ కాంగ్రెస్ నాయకులు వామన్‌రావు, కలికోట వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన 'ఊరుకొలుపులు'

నవతెలంగాణ -మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంతోపాటు ఎలికేశ్వరం గ్రామంలో గ్రామదేవతల ఊరుకొలుపులు శనివారం నుండి ఆదివారం వరకు గ్రామాల కట్టడి ఊరుకొల్పులు ఘనంగా జరగడంతో పాటు ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపీపీ రాణి భాయి, జెడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీటీసీలు, కాంగ్రెస్, టీఆర్ఎస్ బీజేపీఅన్ని పార్టీల నాయకులు, అధికారులు, సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క ఉపసర్పంచ్ సమ్మయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విభజన హామీలు నెరవేర్చి... మోడీ వరంగల్‌కు రావాలి

ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా హ్యాట్రిక్ మాదే... : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ- హనుమకొండ



రాజ్యాంగం ప్రకారం ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణకు రావాల్సిన విభజన హామీలు నెరవేర్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ కు రావాలని, ప్రతిపక్షాలు రాష్ట్రంలో ఎన్ని జిమ్మిక్కులు చేసినా ముచ్చటగా మూడోసారి మేమే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్, తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం హన్మ కొండ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వాసుల దశాబ్దాల డిమాండే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని, దానిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కు తరలించారని అన్నారు. కాంగ్రెస్ కూడ తెలంగాణకు ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. విభజన హామీ చట్టం ప్రకారం కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యా రం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యా లయంను బీజేపీ కాలరాస్తోందని అన్నారు. వ్యాగన్ తయారీ పరిశ్రమ ఏర్పాటు తెలంగాణకు అన్యాయమే చేస్తోందని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయమని అన్న మోడీ గుజరాత్, మహారాష్ట్రలో కోచ్ ఫ్యాక్టరీలు ఎలా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. విభజన హామీల విషయంలో తెలంగాణ బీజేపీ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు 150 ఎకరాలు తెలంగాణ ప్రభుత్వం అందజేసిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని బీజేపీ గతంలో పీవోఎస్ సెంటర్ ఏర్పాటు చేస్తా మంటే ఉద్యమిస్తే వ్యాగన్ రిపేర్ సెంటర్ అన్నారని చెప్పారు. ఇప్పుడు తమ పోరాటాల ఫలితమే వ్యాగన్ మ్యానిఫ్యాక్చరింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీజేపీ నేతలు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై మోదీతో ప్రకటన చేయించాలని కోరారు. ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. బీజేపీ కల్లబొల్లి మాటలు ఆపి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో వరంగల్ ప్రజలకు మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేంత వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. తాటికొండ రాజయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి బిజెపి మోసం చేసిందన్నారు. ఈనెల 8న వరంగల్ కు వస్తున్న మోడీని జిల్లాలోని ఎస్సీలు పార్టీలకతీతంగా ప్రశ్నించాలని కోరారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ దేశం నుంచి బీజేపీని పారదోలుతామని అన్నారు. తెలంగాణ 9 ఏండ్లలో రూ.367797 కోట్లు ఇస్తే కేంద్రం మాత్రం రూ.1,68,000 కోట్లు మాత్రమే ఇచ్చిందని అన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకే బీజేపీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని, అన్ని పక్షాలను కలుపుకొని కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి , కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు , కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ , లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే...

బండి సంజయ్, కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బీఆర్ఎస్‌కు అసలు సిసలైన ప్రత్యర్థి బీజేపీ అని, పార్లమెంట్ లోపల, బయట బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై పనిచేస్తున్నాయనిబీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, గరికపాటి మోహన్ రావు విమర్శించారు. ఈ నెల 8న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యే బహిరంగ సభకు సక్సెస్ కోసం, ఏర్పాట్లపై చర్చించేందుకు ఆదివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉదయం 9 గంటలకే మోదీ హన్మకొండ సభకు విచ్చేస్తారని ప్రకటించారు. దాదాపు 15 లక్షల జన సమీకరణే లక్ష్యంగా బహిరంగ సభను నిర్వహించి ఓరుగల్లును పోరుగల్లుగా మార్చి చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ దృష్టిలో షాపింగ్‌మాల్ లాంటిందని, ఇప్పుడు ఆ పార్టీలో మరో కాస్ట్‌లీ మెటీరియల్ వచ్చి చేరిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దగ్గర డబ్బులకు కొదవలేదని, ఎంత డబ్బైనా పెట్టి అందరిని కొనేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సామ జగన్మోహన్ రెడ్డి వంటి వారు ప్రాణ త్యాగం చేసిన చరిత్ర ఓరుగల్లుకు ఉందని అన్నారు. దుబ్బాక నుండి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు బీఆర్ఎస్‌పై పోటీ చేసి గెలిచింది బీజేపీయేనని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సహా తోకపార్టీలన్ని కలిసి పోటీ చేసినా 48 స్థానాల్లో జెండా ఎగరేసిన పార్టీ బీజేపీ అన్నారు. ఇక కాంగ్రెస్ అడ్రస్ గల్లంతై రెండు స్థానాలకే పరిమితమైందన్నారు. దుబ్బాకసహా మునుగోడు ఎన్నికల వరకు ఆ పార్టీకి డిపాజిట్లే రాలేదన్నారు. ఒంటరిగా బీజేపీని ఓడించడం చేతగాకే బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తూ తమను అప్రదిష్టపాల్జేస్తు న్నాయన్నారు. ప్రజలు బీజేపీకే అధికారం ఇవ్వాలని భావిస్తున్నారని, ఇందుకు రాష్ట్ర ఇంటెలిజెన్స్ రిపోర్టులో బీజేపీకే మొగ్గు రావడం నిదర్శనమన్నారు. వరంగల్ అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీ పథకం కింద రూ.196 కోట్లు కేంద్రం కేటాయిస్తే రాష్ట్రం వాటా మాత్రం విడుదల చేయడం లేదన్నారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా కేసీఆర్ మాత్రం సహకరించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మంల నిర్వహించేది పాదయాత్ర ముగింపు సభనా అర్థం కానట్టుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మర్రి శశిధర్‌రెడ్డి, జి విజయరామరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి జితేందర్‌రెడ్డిచ బంగారు శతి హన్మకొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్ గంగాడి కష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. మహిళ దుర్మరణం

నవతెలంగాణ- తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం 163 వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం.... హైదరాబాద్ నుండి మేడారం దర్శనానికి కారులో వస్తున్న క్రమంలో ఉదయం నాలుగు గంటల 20 నిమిషాలకు పస్రా దాటిన తర్వాత తాడ్వాయి 163వ జాతీయ రహదారి పై మొండాల తోగు, లవ్వాల స్టేజి మధ్యలో వేగంగా వెళుతున్న కారు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి చెట్టుకు ఢీకొట్టింది. అందులో ప్రయాణిస్తున్న మహిళ బాలమణి(60) తలకు తీవ్రమైంది 108 కు ఫోన్ చేయగా తాడ్వాయి అంబులెన్స్ ఈఎంటి విజేందర్, పైలట్ సతీష్ హుటాహుటిన చేరుకొని సిపిఆర్ చేసి ములుగు ఏరియా హాస్పిటల్ తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ మహిళా మృతిచెందింది. డ్రైవర్ తో సహా మిగతా ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో బాధిత కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్టు కార్మికుల పోరుబాట జయప్రదం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు కొరకు జరిగే పోరుబాటను జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని 1000 క్వార్టర్ల కాంట్రాక్టు కార్మికుల అడ్డాను ఆయన సందర్శించి మాట్లాడారు. రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు మాత్రం గొర్రె తోక బెత్తెడు అనే చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రి జీతాలను లక్షల్లో పెంచుకుంటూ పోతూ కార్మికుల విషయంలో మాత్రం సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. జీవో 22 విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్నా గెజిట్ చేయకుండా ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల లాభాల కోసం కార్మికుల బ్రతుకులను చిన్నాభిన్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులకు వేతనాలను పెంచకుండా రేపు జరగబోయే ఎన్నికలకు ఓట్లు అడగడానికి ఎలా వస్తారని ప్రశ్నించారు. ఇదే వైఖరి కొనసాగితే కార్మికులందరూ అడ్డుకుని తీరతారని హెచ్చరించారు. సింగరేణి యాజమాన్యం 18 రోజుల సమ్మె కాలంలో చేసుకున్న అగ్రిమెంట్లను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు కోసం పోరుబాట పేరుతో జూన్ నుండి జూలై నెల వరకు వివిధ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ నెల 3న భూపాలపల్లి జీఎం కార్యాలయం వద్ద,14న కలెక్టర్ ఆఫీసు వద్ద, 22 , 23న 48 గంటలపాటు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా, దీక్ష కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడ్డా అధ్యక్షులు బుర్ర సదానందం, మడికొండ స్వామి ఆరే రమ కొడారి తిరుపతి, బూడిద స్వామి, రత్నం రవి నోముల రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,బీసీ,మైనార్టీల పోడు భూములకు పట్టాలివ్వాలి

సామాజిక న్యాయవేదిక ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు శమల్‌నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



పోడు భూములు సాగు చేసుకున్న ఎస్టీ,బీసీ మైనార్టీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని సామాజిక న్యాయవేదిక ములుగు నియోజకవర్గ అధ్యక్షులు పోరిక శ్యామల్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో పోడు రైతుల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా శ్యామల్ నాయక్ హాజరై మాట్లాడారు. గ్రామంలో కొంతమంది రైతులు పోడు కొట్టుకొని 8,9సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నట్టు చెప్పారు. అప్పటి పాలకులు, ఫారెస్ట్ అధికారులు ఎలాంటి ఇబ్బందులూ పెట్టలేదన్నారు. నేడు ఫారెస్ట్ అధికారులు తమ భూములలో మొక్కలు నాటారని, భూముల రక్షణ కోసం అధికారుల ను దిక్కరిస్తే కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. ఇది పాలకుల కుట్రే నని అవేదన వ్యక్తం చేశారు. ఛత్తీస్ ఘడ్ నుండి గొత్తి కోయలను ఓట్ల కోసం తెచ్చుకొని ఇక్కడి ఎస్సీ బీసీ మైనార్టీ లు సాగుచేస్తున్న భూముల్లో ఫారెస్ట్ అధికారులతో మొక్కలు నాటిస్తున్నారన్నారు. మా భూములు మాకు దక్క కుండా పోయాయని, ఛత్తీస్ ఘడ్ నుండి వచ్చిన గొత్తి కోయల వలన ఇక్కడి అడవులు అడవి జంతువులు పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయన్నారు. పోడు భూములకు పట్టాలు సర్టిఫికేట్‌లు ఇప్పించడంలో ఉన్న శ్రద్ధ ఈ ప్రాంత ఎస్సి,ఎస్టీ, బీసీ మైనారిటీలపై లేకపోవడం దురదృష్టకరమని అవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రవి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన బహుజనులకు పోడు భూములకు పట్టా లిచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాణి ఉప్పు శంకర్, ఉపేంద్ర చారి, బండారి రమేష్ లక్ష్మీ జయ, ఉప్పు సీతా మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జనగర్జనకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఖమ్మం జనగర్జనకు మండలం నుండి విస్తతంగా కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం తరలి వెళ్లారు. రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఖమ్మం జనగర్జన సభకు ర్యాలీగా తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులను జెండా ఊపి పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ ప్రారంభించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ అగ్రనేత, భవిష్యత్తు దేశ ప్రధాని రాహుల్ గాంధీ విచ్చేస్తున్న, ఖమ్మం జనగర్జన సభకు వెళ్తున్న నేపథ్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ములుగు ఇంఛార్జి రఘువీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొని ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ములుగు జిల్లా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండలాల అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తరలి వెళ్లిన తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ- తాడ్వాయి



ఖమ్మంలో కాంగ్రెస్ తెలంగాణ 'జన గర్జన' సభకు భారీగా మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా బయలుదేరారు. మొదట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ పార్టీ జెండా ఊపి ఆవిష్కరించి బయలుదేరారు. ఈ సందర్భంగా బొల్లు దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న జనగర్జన సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరు కానున్నారని తెలిపారు. ఆయన సమక్షంలో పొంగులేటితో పాటు పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీ లోకి చేరనున్నట్లు తెలిపారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పాదయాత్రగా వస్తున్న మల్లు భట్టివిక్రమార్కను అదే వేదిక రాహుల్ గాంధీ సన్మానించనున్నారని తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, స్థానిక సర్పంచ్ ఇరుప సునీల్ దొర, డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి, రంగరబోయిన జగన్, నాయకులు అరేం లచ్చు పటేల్, సాయి రెడ్డి, కల్తి రమేష్, వట్టం సమ్మయ్య, బెజ్జూరి శ్రీను, జాజ శివ, పీరీల వెంకన్న, పాక రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగర్జన సభకు వెళ్తున్న వాహనాలను అడ్డుకోవడం సరికాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్డులో ఆదివారం సాయంత్రం నిర్వహించే తెలంగాణ జనగర్జన భారీ బహిరంగ సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకుల వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకోవడం సరి కాదని ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మం జనగర్జన భారీ బహిరంగ సభకు వస్తున్న అశేష జనాహినిని చూసి, ఓర్వలేకే సిఎం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈరోజు జరుగుతున్న పరిణామాలను యావత్తు తెలంగాణ సమాజం గమనిస్తుందని, వచ్చే ఎన్నికల్లో సిఎం కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెపుతారన్నారు. సభకు వెళ్తున్న భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్యను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం సమంజసం కాదని అన్నారు. బేషరతుగా ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తల్లా వాడుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

సోమవారం 03 జులై 2023

నేడు సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నేడు సోమవారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ప్రభాత సేవ కాగడ హారతి. శ్రీ సాయినాథుని మంగళ స్నానం, సంస్థాన పూజ రుద్రాభిషేకం, ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుపౌర్ణమి పురస్కరించుకొని మండలంలో ఉన్న భక్తులు హాజరు కావాలన్నారు.



శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ - కాటారం

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని చేసిన వ్యాఖ్యలు సరికావని కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన్వాడ గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబాలకు భూ పంపిణీ చేసిన ఘనత దుద్దిళ్ల కుటుంబానికి చెందుతుందని పేర్కొన్నారు. శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్‌గా ఉన్న సమయంలో మంథని నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేసిన ఘనత శ్రీధర్ బాబుదేనని కొనియాడారు. నాడు శ్రీధర్ బాబు వెన్నంటి ఇందిరమ్మ ఇల్లు అవినీతికి పాల్పడిన నాయకులు నేడు ప్రెస్ మీట్ పెట్టి అవినీతి చేసి నూతన రాష్ట్రం ఏర్పడ్డాక పార్టీ మారి ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాటార మండలంలోని గ్రామాలకు డబుల్ బెడ్ రూమ్ ఎందుకు ఇవ్వలేదు అని అన్నారు. తెలంగాణ, కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మంథనిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. కాటారం ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ... కాటారం జడ్పీటీసీగా గెలిచి భూపాల్ పల్లి జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత కాటారం మండలానికి ఎన్ని అభివద్ధి కార్యక్రమాలు చేశారో తెలపాలని విమర్శించారు. కాటారం, భూపాలపల్లి జిల్లాలో ఉండకుండా అభివృద్ధి కోసం కృషి చేయకుండా ఎన్నికల వేళ శ్రీధర్ బాబుని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్,డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, మంథని నియోజికవర్గ ప్రచార కమిటీ చైర్మన్ కారంగుల తిరుపతి గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వంశవర్ధన్, ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్, ఎంపీటీసీ బోడ మమత నరేష్,శంకరం పల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, కుంభం రమేష్‌రెడ్డి, బోడ శ్రీధర్ ,చిటూరి మహేష్, భోగే రాజేందర్, తదితరులు పాల్గొన్నారు



సీపీఐ 'ఇంటింటికి పల్లె ముచ్చట్లు'

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలం లోని పెంచికల్‌పేట్, జిలుగుల, జగన్నాథ్ పూర్, దామెర చింతలపెల్లి, ఇంద్రనగర్ గ్రామాల్లో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికి పల్లె ముచ్చట్లు కార్యక్రమం చేపట్టారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలు సమస్యల వలయంలో బతుకీడుస్తున్నారని అన్నారు. వృద్ధాప్య పింఛన్, రేషన్ కార్డు రాక, వీధిలైట్లు, స్ట్రీట్ రోడ్లు లేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామీణ ప్రాంతాల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇప్పటికీ ఇల్లు లేని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అన్నారు. అందుకే సిపిఐఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూ పోరాటం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ శ్రీనివాసు, మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కార్రే లక్ష్మణ్ రు, జిల్లా సమితి సభ్యులు మద్రి శ్రీనివాస్రు, కామర వెంకట్, మద్రి విజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్, కంచర్ల సదానందం, ఆరెపల్లి తిరుమల, కర్రే మధు, నిమ్మల మనోహర్, పాల్గొన్నారు సూర మొగిలి ముచ్చ తిరుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ ములుగు జిల్లా ఇన్‌చార్జి ఈర్ల వెంకన్న పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సత్యనారాయణచారి ఇటీవల మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జి ఈర్ల వెంకన్న పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ వంశీని కలిసి పార్టీ పరిస్థితులపై చర్చించారు. అలాగే మహబూబాబాద్ ఇంచార్జ్ భూక్య సునీత, మంగీలాల్‌నీ కలిసి పార్టీనీ ఎలా బలోపేతం చేయాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. వారివెంట నర్సంపేట ఇన్‌చార్జి అడుప నర్సింగరావు, పార్లమెంట్ పరిధి ఆర్గనైజింగ్ సెక్రటరీ శివప్రసాద్, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి సలీమ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి అఖిల్ తదితరులు ఉన్నారు.

ఇసుక దందా కోసం...'రింగ్ రోడ్డు' !

చోద్యం చూస్తున్న మైనింగ్, రెవెన్యూ అధికారులు
ఆదివాసీ సంపద దోచుకుంటున్న రేజింగ్ కాంట్రాక్టర్లు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలో ఇసుక మాపియా ఏజెన్సీ చట్టాలను గోదాట్లో పాతి పెట్టి ఇసుక దందాకు తెరలేపారు. భారీ యంత్రాలు జెసిబి, టిప్పర్లతో కంకర తరలించి ఏకంగా గోదావరిలో రింగ్ రోడ్డు వేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్‌కి పాల్పడుతున్నారు. అధికార పార్టీ నాయకులు కనుసన్నల్లో అధికారులు పని చేస్తూ అక్రమార్కులతో కలిసి పెసా,1/70చట్టాలను తుంగలో తొక్కి గుత్తే దారులతో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. ఆదివాసీల అభివృద్ధికి ఏర్పాటు చేసిన సహకార సంఘాలను రేజింగ్ కాంట్రాక్టర్లు మాయమాటలు చెప్పి నిర్వీర్యం చేసి, ఆదివాసీలు అభివృద్ధి చెందకుండా వారి సంపదను దోచుకుంటున్న పరిస్థితి నెలకొంది. నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నా, ఇసుక మాపియా పై రెవెన్యూ అధికారులు మైనింగ్ అండ్ మినరల్స్ అభివృద్ధి నియంత్రణ చట్ట ప్రకారం కేసులు నమోదు చేయకుండా చోద్యం చూడడం గమనార్హం. పెసా నిబంధనల ప్రకారం మైనింగ్ నిర్వహించాలంటే ఇసుక సొసైటీలలో రేజింగ్ కాంట్రాక్టర్ల వ్యవస్థ తొలగించాలి, ఇసుక సొసైటీ సభ్యులకు తెలియకుండా,అనుమతుల కంటే ఎక్కువ



క్వాంటిటీ ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నా ఇసుక క్వారీల నిర్వహణ తక్షణమే నిలుపుదల చేయాలని ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నా అధికారులు మాత్రం ఇసుక మాపియా పై ఉదాసీనతగా వ్యవహరిస్తుండడం శోచనీయం. నిబంధనలకు విరుద్ధంగా బారియంత్రాలతో పరిమితులకు మించి మైనింగ్ చేస్తున్న అధికారుల పట్టింపు కరువైంది. ధర్మారం (అయ్యావారి పేట)ఇసుక క్వారీలో జరిగే అక్రమాలపై మైనింగ్ అధికారులు, రెవెన్యూ జిల్లాస్థాయి అధికారులు దృష్టి సారించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు, ప్రజాసంఘాల నేతలు కోరుతున్నారు.

అన్నారం పెద్ద చెరువు 'పెద్ద కాలువను' మరమ్మతు చేయాలి

సర్పంచులు, రైతులు

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి అన్నారం పెద్ద చెరువు శిథిలమైన 'పెద్ద కాల్వ'ను మరమ్మత్తు చేయాలని కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వర్‌రావు, రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్ద చెరువు 'పెద్దకాల్వ'ను వారు పరిశీలించి మాట్లాడారు. కాటాపూర్, గంగారం, భూపతిపూర్ రైతులకు వ్యవసాయానికి సమృద్ధిగా సాగునీరు పెద్ద చెరువులో ఉన్న, పెద్ద కాల్వ శిథిలావస్థకు చేరడంతో సాగునీరు అందగా నష్టపోతున్నారని మండిపడ్డారు.



అన్నారం పెద్ద చెరువు పై కాటాపూర్, గంగారం, భూపతిపురం, అన్నారం రైతు కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. ఈ చెరువు పంటలకు సమద్ధిగా నీరు అందించే సామర్థ్యం కలిగి ఉండి, రెండు పంటలు పండించే నీటి సామర్థ్యం ఉండి రైతుల పంట నష్ట పోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. అన్నారం పెద్ద చెరువు పెద్ద కాల్వ సుమారు మూడు కిలోమీటర్లు ఉంటుందని దీన్ని మరమ్మతు చేయాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించు కోవడంలేదని వాపోయారు. కలెక్టర్ దృష్టి సారించి అన్నారం పెద్ద చెరువు, పెద్ద కాలువను మరమ్మ తులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులతోపాటు రైతులు పులి రవి గౌడ్, మేడిశెట్టి పురుషోత్తం, తోట సత్యం, మేడిశెట్టి మల్లయ్య, పుల్లయ్య, సత్యం, తుర్క వీరబాబు పుల్లూరు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మొఖం చాటేసిన వరుణుడు.. ఎండుతున్న పత్తి

నవతెలంగాణ-మల్హర్‌రావు

వర్షాకాలం ప్రారంభంలో వరుణుడు మురిపించడంతో రైతులు దుక్కులు దున్ని పత్తిని విత్తారు. తరువాత పత్తి మొలకలు మొలసిన కొన్ని రోజులకు వరుణుడు మొఖం చాటేయడంతో పత్తి మొలకలు ఎండలకు మారుతున్నాయి. దీంతో రైతులు పత్తి మొలకలను కాపాడుకోవడానికి బిందెలతో నీటిని పోస్తూ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.మండలంలో దాదాపు 3,560 ఎకరాల్లో పత్తి సాగు చేయడానికి సన్నద్ధమయ్యారు. ఇప్పటికే 300 ఎకరాల్లో పత్తి విట్టారు.విత్తిన మొదట్లో తేలికపాటి వర్షాలు కురిశాయి.ఇప్పుడు ఎండలు దంచికొట్టడంతో కొండంపేట, కుంభంపల్లి,రుద్రారం గ్రామాల్లో ఇప్పటికే పత్తి మొక్కలు ఎండుతున్న పరిస్థితి. అయితే పత్తి మొక్కలు చనిపోకుండా రైతులు బిందెలతో నీటిని పోస్తూ భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు.



పార్టీ ఎజెండానే శిరోధార్యం : బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ములుగు

ప్రతి కార్యకర్తకు పార్టీ అజెండా నే శిరోధార్యమని బీఆర్ఎస్ ఏటూరు నాగారం మండల శ్రేణులు అన్నారు.రాబోయే రోజులలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపే లక్ష్యంగా తామంతా కంకణ బద్దులమై ఉన్నామన్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి కి మండల శ్రేణులు పుష్పగుచ్చం యిచ్చి ఘన స్వాగతం పలికారు.తనకు ఎవరికి స్వీయ యేజెండా లేదని తామంతా పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోతూ పార్టీ సూచనలను తూచా తప్పకుండా పటిస్తామన్నారు. ఈ మేరకు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ మూడవ సారి సీఎం కేసీఆర్ ముఖ్య మంత్రి కావటం కాయమని.సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు దేశానికీ మోడల్ గా వున్నాయన్నారు. ఈ కార్య క్రమం లో ఏటూరు నాగారం మండల అధ్యక్షుడు గాడదాసు సునీల్ కుమార్,రైతు బంధు జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య,ఎంపీపీ విజయ,జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ వాలియాబిసలీం, తుమ్మ మల్లారెడ్డి,కావేరి చిన్ని



కష్ణ,జిల్లా మైనారిటీ సెల్ కాజాపాషా, ఏటూరు నాగారం సర్పంచ్ రాం మూర్తి , గారె ఆనంద్, పీఏసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య,అల్లి శ్రీను, బాబు,అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఓహెచ్ శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామం నందు నిర్మించనున్న పిఓహెచ్ షెడ్డు నిర్మాణానికి ఎనిమిదవ తేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాజీపేటకు రానున్న సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆది వారం ఏర్పాట్లను పరిశీలించారు. శంకుస్థాపనకు చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై ఎలాంటి చిన్నచూపు చూపడం లేదని కానీ రాష్ట్ర ప్రభుత్వమే తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.కాజీపేటలో పీరియాడిక్ ఓవర్ హాలింగ్ యూనిట్తో పాటు అదనంగా వ్యాగన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రధాని ఆదేశించారన్నారు. ఉత్పత్తి కేంద్రం ద్వారా నెలకు 200 వ్యాగన్లు ఇక్కడ తయారవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నిక్త పట్నాయక్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, జిల్లా నాయకులు ధర్మారావు, రావు పద్మ, రాకేష్ రెడ్డి, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం..

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట డిజిల్ కాలనీ లో గల శ్రీ సత్యసాయి ఉన్నత పాఠశాల కు చెందిన 1997-98 సంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఫాతిమానగర్ లోని గాయత్రి గ్రాండ్ హోటల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాంబ శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ చారి, సతీష్ పాల్, నసిరుద్దీన్, మహేందర్ రెడ్డి, మురళీకష్ణ, గోపాల్, చంద్రమోహన్, ఖాసీం, షమీమ్ మేడం, విద్యార్థులు యం. శ్రీనివాస్, శ్రీధర్, రవికుమార్, ప్రశాంత్, కిషోర్, విక్రం, విజయ్, విద్యాసాగర్, సతీష్, రమాకాంత్, ప్రవీణ్, అజ్గర్, రంజిత్, కిరణ్, యాదగిరి, స్వామినాథ్, మల్లిక్, ప్రవీణ్, ప్రేమ్ చంద్, శ్రీనివాస్, పరమేశ్వరి, మాధవి, భాగ్యలక్ష్మి, సంధ్య, సుష్మిత,మాధవి, తదితరులు పాల్గొన్నారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభ

రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత సాధన కోసం కేంద్ర పై ఒత్తిడి తెచ్చేందుకు జులై 7న వరంగల్ ఓసిటీ మైదానంలో జరుగనున్న ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి గోవింద్ నరేష్ ఓసిటీ లోని మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ ప్రగతి సాధించి మాదిగ జాతిని విముక్తి చేయడమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే ఇది సాధ్యమని అందుకు మాదిగలు ఐక్యంగా ఉంటూ పాలకులతో తాడోపేడో తేల్చుకోవాలని పిలుపు నిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం తర్వాతనే మాదిగ జాతికి తగిన గుర్తింపు గౌరవం లభించిందన్నారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. మాదిగలు మరియు ఉప కులాలు, ప్రజాస్వామిక వాదులు సామాజిక న్యాయాన్ని కోరే సబ్బండ వర్గాలు ఈ పోరాటానికి అండగా నిలవాలని, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరు కాపు , ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, రాష్ట్ర అధికారప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, శివ మాదిగ, రాగల్ల ఉపేందర్ మాదిగ,,ఈర్ల కుమార్ మాదిగ, బిర్రు మహేందర్ మాదిగ, కళ్ళేపెల్లి ప్రణయ్ మాదిగ, కందికట్ల విజయ్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ, కట్ల రాజశేఖర్, గంగారపు మల్లన్న, గోలి సుధాకర్, జన్ను దినేష్, శంకర్, వడ్డేపల్లి మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని ముచినిపర్తి, తిరుమలాపూర్, చల్లగరిగా, జడలు పేట గ్రామాలకు చెందిన మతులు దామెర కొమురయ్య, చేరాల బిట్టు, రావుల రాజమల్లు తనుకు వినయ్ ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జెడ్పిటిసి గొర్రె సాగర్ ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, తిర్మాలపూర్ ఎంపీటీసీ చెరాల సదానందం, నాయకులు దమెర రాజు, కుస ప్రశాంత్, సురేష్ జడల పెట ఉపసర్పంచ్ బండారి శ్రీనివాస్, వార్డు సభ్యులు కంచర్ల విజేందం రెడ్డి బయగని జనార్దన్, తదితరులు ఉన్నారు.



సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ

నవతెలంగాణ - ములుగు

నిరుపేద మృతుడి కుటుంబానికి సాయం అందించిన సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహదయాన్ని చాటుకున్నారు. ములుగు మండలం సర్వాపూర్ గ్రామ పంచాయితీ పరిధి జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన ఈక లక్ష్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న తస్లీమా ఆదివారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫోటోకి పూలతో నివాళులర్పించారు. అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు , ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు రూ.2 వేలు అందించి సహదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,గ్రామ సర్పంచ్, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

విద్యుత్ భద్రత సూచనలు పాటించాలి

టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి అన్నమనేని గోపాల్ రావు

నవతెలంగాణ -తాడ్వాయి



వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు భద్రత సూచనలు పాటించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి అన్నమనేని గోపాల్ రావు అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్‌ను ఆదా చేయడంతోపాటు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. వర్షాకాలంలో ఈదురు గాలు, ప్రకతి వైపరీత్యాల వలన తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగిపడిన స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పంట పొలాల్లో కరెంటు వైర్లు తెగినప్పుడు సంబంధిత విద్యుత్ సిబ్బంది దష్టికి తీసుకురా వాలన్నారు. తడి చేతులతో విద్యుత్ పరికరాలను, తీగలను ముట్టుకోరాదు అన్నారు. విద్యుత్ ప్రవహిస్తున్న వైరులకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకో వాలని, ఇలా ఉంటే అనుభవం ఉన్న ఎలక్ట్రిషన్తో సరిచేసుకోవా లన్నారు. రైతులు ట్రాన్స్‌ఫా ర్మర్ల దగ్గరికి వెళ్ళకూడదని, స్టార్టర్ డబ్బాలను తడవకుండా ఎత్తున, పైన ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓల్టేజ్ హెచ్చితగులు ఉన్న, ట్రాన్సార్మర్ల వద్ద శబ్దం వస్తున్న వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని తెలి పారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లు తుందన్నారు. ప్రమాదాల నుంచి విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. సోదరులు తమ పంట పొలాలను వన్యప్రాణుల అటవీ జంతువుల భారీ నుండి రక్షించుకోవడానికి విద్యుత్ కంచెలు వేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని చట్టరీత్యా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. విద్యుత్ సంబంధించిన సమస్యలకు, ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250028, 1912ను సంప్రదించాలని ఆయన సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-దామెర

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలానికి చెందిన ఇరువురి లబ్ధిదారులకు రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కులను హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బడుగు, బలహీన, వర్గాల సంక్షేమం కోసం పూర్తిభరోసా ఇస్తుందన్నారు .ప్రాణాపాయస్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం, సీఎం సహా యనిధి నుండి చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి, దామెర మాజీసర్పంచ్ శంకర్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

చీఫ్‌విప్ దాస్యంను కలిసిన క్రెడాయి కార్యవర్గ సభ్యులు



నవతెలంగాణ-హన్మకొండ

హన్మకొండ జిల్లా క్రెడాయి కార్యవర్గ సభ్యులు హన్మకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఆదిఇవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చీఫ్‌విప్‌ను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దాస్యం క్రెడాయి కార్యవర్గానికి నా తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, మాజీ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మనోహర్, ట్రెజరర్ వెంకటమల్లారెడ్డి, జాయింట్ సెక్రటరీలు రాజేందర్ రెడ్డి, రాజ్‌కుమార్, ఈసీ మెంబర్లు చంద్రమోహన్, శ్రీనివాస్, శ్రీనాథరావు తదితరులు పాల్గొన్నారు.

మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్.. అడ్డా ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికైన వెంకన్న



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అంబేద్కర్ క్రాస్‌రోడ్ లోని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆటో అడ్డా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం హాజరై మాట్లాడుతూ.. ఆటో అడ్డాను ప్రారంభించు కున్నందున ఆటో కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ఆటో అడ్డానే కాదు నగరంలో ఉన్న ఆటో కార్మికులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అంబేద్కర్ క్రాస్‌రోడ్ అడ్డ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన వెంకన్న కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఐనవోలు

ప్రజాసంఘాల ధర్నాను విజయవంతం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కె.లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించి డిమాండ్స్‌ను సాధించుకుంటామని కోరారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షలు కలిపి మొత్తం 15 లక్షలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్‌ఇండ్లు ఇవ్వాలని, గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని, చనిపోయిన గొర్ల కాపరులకు రూ.10 లక్షలు ఇవ్వాలని, ఒగ్గు కథ కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి పెన్షన్‌లు ఇవ్వాలని, వడ గండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.పదివేలు ఇవ్వాలని, సాదా బై నామా ధరణిలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి కార్మికులకు రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్లతో ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో ధర్నా జరుగుతుందని, ఈ ధర్నాకు హాజరై విజయవంతం చేయాలనీ జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కె.లింగయ్య, ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి.




తెలంగాణ భవిష్యత్తు.. రాజకీయ ప్రత్యామ్నాయం బహుజనులదే

బీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నయీమ్ నగర్ ప్రాంతంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా కన్వీనర్ నీల రవీందర్ అధ్యక్షతన ఆదివారంనిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా. వల్లెపు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూతెలంగాణ సమాజంలో 93 శాతంఉన్న ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ, అగ్రకుల పేదలతో కూడిన బహుజన తెలంగాణ కోసం ఉద్యమించాలని వల్లెపు ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆరు దశాబ్దాలుగా బహుజన శ్రామిక వర్గ బిడ్డల బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో 5శాతం ఉన్న ఆధిపత్య కులాల యాజమాన్యంలో రాజకీయ పార్టీ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలిస్తున్నదన్నారు. మరోవైపు గత సామాజిక ఆర్థిక, రాజకీయ రుగ్మతలకు కారణమైన కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నదని విమ ర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఆధిపత్య కులాల యాజమాన్యంలో రాజ కీయ పార్టీలను ఓడించి బహుజన వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ బార్ అసోసియేషన్ మెంబర్ దుస్స జనార్దన్, బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, డాక్టర్ తిరునహరిశేషు, డాక్టర్ ఎండీ.రహ్మాత అహెమద్, దొమ్మటి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ మంద వీరస్వామి, బండి మొగిలి, బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూమయ్య బీఎల్ఎఫ్ వరంగల్ పార్లమెంటరీ మాస్ సావిత్రి. బీఎల్ఎఫ్ హన్మకొండ జిల్లా కన్వీనర్ హేస్ రెడ్డి హంసా రెడ్డి, ఏఐ ఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర ఉపా ధ్యక్షులు మంద రవి తదితరులు పాల్గొని మాట్లాడారు.

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ మండల అధ్యక్షుడిగా సురెందర్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ మండల అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన వీసం సురెందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఆదివారం హసన్‌పర్తి మండల రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ మండల సమావేశం జరిగింది. రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి అర్జుల కిషన్‌రెడ్డి, చందుపట్ల నర్సింహరెడ్డి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఉమ్మడి మండల అధ్య క్షుడిగా వీసం సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వీసం రవీందర్ రెడ్డి, బండ సాయి రెడ్డి, మండల రెడ్డి సంఘం యూత్ అధ్యక్షునిగా బండ దేవేందర్ రెడ్డి, మం డల రెడ్డిసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కోశాధికారిగా చిదరాల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా పాడి మల్లారెడ్డి, తోకల ఆదిరెడ్డి, ఇనుగాల రామ్‌రెడ్డి, చల్లా రాంరెడ్డి, కాందాటి సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా బైరి మధుకర్‌రెడ్డి, కంచరకుంట్ల రాజిరెడ్డి, బండ దేవేందర్ రెడ్డి, కంచనకుంట్ల జితేందర్ రెడ్డి, సూ దుల ప్రభాకర్ రెడ్డి, కరెంట్ రాజిరెడ్డి, ఈసీ మెంబర్లుగా మేక రాజిరెడ్డి, ఎడెల్లి రాజిరెడ్డి, గంట కిరణ్‌రెడ్డి, గంగుల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పెద్ది మల్లారెడ్డి, కుందూరి సాంబరెడ్డి, బండ రత్నాకర్ రెడ్డి, బండ జీవన్‌రెడ్డి, బిల్లా ఉదయరెడ్డి, చల్ల గోపాల్ రెడ్డి, మండల సోషల్ మీడియా కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వెలుగటి నరే ందర్ రెడ్డి, వీసం అనిల్‌రెడ్డి, ముఖ్య సలహాదారులుగా వీసం కరుణాకర్ రెడ్డిని నియమిస్తూ కమిటీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రా మాల రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

కిషన్ రెడ్డిని కలిసిన మెట్టుగుట్ట దేవాలయం సిబ్బంది

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామం నందు నిర్మించనున్న రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ నిర్మాణ, శంకుస్థాపన పనులను ఆదివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించడానికి వచ్చిన కిషన్ రెడ్డిని శ్రీమెట్టు రామలింగేశ్వర స్వామి సీతారామచంద్రస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్, అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయ చరిత్రను వివరించి, రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ నిర్మాణమునకు కేటాయించిన భూమి శ్రీమెట్టుగుట్ట దేవస్థానముల భూమిని, రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ శంకుస్థాపనకు విచ్చేయనున్న ప్రధాన మంత్రి పర్యటనలో భాగంగా మెట్టు రామలింగేశ్వర స్వామి దర్శనానికి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శేషభారతి, అర్చకులు పరాశరం, విష్ణువర్ధనాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ డాక్టర్స్ డే నిర్వహించడం అభినందనీయం

కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి, గోపాలపురం వారు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రభుత్వపరంగా కూడా సీనియర్ సిటిజన్స్ అనుభవాలను, నైపుణ్యాలను, సేవలను వినియోగించునేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలం గాణలో ఎక్కడాలేని విధంగా సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేకంగా జిరియాట్రిక్ విభాగం ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామన్నారు. ప్రాంతీయ ఉప సంచాలకులు ఆయుష్ వరంగల్ డాక్టర్.రవినాయక్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమయానుకూలంగా ఆహారం స్వీకరించడం, ప్రతిరోజూ కనీసం అరగంట నడవడం వంటి అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. వైద్యవృత్తిని సామాజిక బాధ్యతగా స్వీకరిస్తూ సేవలందిస్తామని అని అంటూ, సీనియర్ సిటిజన్స్‌కి ఎలాంటి వైద్యసేవలనైనా అందిస్తామని డాక్టర్స్ డే సందర్భంగా సంసిద్ధత వ్యక్తపరచారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన దామెర నర్సయ్య మాట్లాడుతూ వార్షిక క్యాలెండర్‌ను రూపొందించుకొని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో వైద్యులందించిన సేవలు మరువలేనివన్నారు. ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు కజాం పురం దామోదర్ మాట్లాడుతూ తమ వద్దకు వచ్చే సీనియర్ సిటిజన్స్‌కి సామాన్య ప్రజానీకానికి సముచిత వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రజలకు వినియోగ విధానంలోని మెలకువలను తెలియజేస్తున్నామని, విద్యార్థుల్లో నైతిక, సామాజిక విలువలు పెంపొందించేవిధంగా సంస్కార వికాస శిక్షణ కార్యక్ర మాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేదికపై ఆసీనులైన వైద్యులు, డా.సారంగం ఆర్ ఏంఓ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల హనుమకొండ, డీఎంహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడారు. తేరాల యుగంధర్ అతిథులను వేదికపైకి ఆహ్వానించగా కార్యక్రమానికి బెండల అర్జున రావు వందన సమర్పణ చేశారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఎంజీఎం సూపరింటెండెంట్, చంద్రశేఖర్ ఆయుష్ ఆర్‌డీ. డి.రవి నాయక్, డీఎంహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ వాణిశ్రీ, మెడికల్ ఆఫీసర్లు డా. కె.రాజేందర్ , డా.దుర్గాప్రసాద్, డా.మాలిక, డా. బి.హారిక, డా.సౌజన్య డా. టి.హర్షిణ ప్రియ, డా. పి.శోభారాణి, డా.బందెల మోహన్ రావు ఆర్ఎం ఓ రిటైర్డ్‌లకు డాక్టర్స్ డే సందర్భంగా శాలువాలతో సత్కరించి మొమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో 56 డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు నాగులంగాం నరసయ్య, గంటి సాంబయ్య, కొండబత్తిని రాజేందర్, కె.మల్లారెడ్డి, వివిధకాలనీల ప్రతినిధులు అంగన్‌వాడీ టీచర్స్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు శాకంబరీగా దర్శనమివ్వనున్న శ్రీభద్రకాళి అమ్మవారు



నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ నగరంలో కొలువై ఉన్న ఓరుగల్లు శ్రీభద్రకాళి అమ్మవారికి దసరా దేవి శరన్నవరాత్రుల తరువాత అంతే స్థాయిలో పేరు ఉన్న భద్రకాళి దేవి శాకంబరి శరన్నవరాత్రులు చివరి దశకు చేరుకున్నాయి. నేడు (సోమవారం) అమ్మవారు వివిధ కూరగాయల అలంకారణతో శాఖాంబరిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం 3 గంటల నుండి ఆలయ పురోహితులు సేంద్రియ ఎరువులతో సాగు చేసిన వివిధ రకాల కూరగాయలు ఆకుకూరలతో అమ్మవారికి అలంకరణ చేసి శాకంబరిగా తీర్చిదిద్దుతారు. ఉదయం 3 నుండి 9 గంటలవరకు అంటే సుమారుగా 6 గంటల వరకు కూరగాయలతో అలంకరిస్తారు. ఈసమయంలో భక్తులకు అనుమతిఇవ్వరు. ఉదయం 9 గంటల నుండి అమ్మవారి శాకాంబరి విశ్వరూప దర్శనాన్ని రాత్రి 11 గంటల వరకు భక్తులు సందర్శించుకునే విధంగా దర్శనానికి భక్తులకు అనుమతిని ఇస్తారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం శీఘ్రదర్శనం, అతి శీఘ్ర దర్శనాన్ని వివిధ క్యూలైన్ల ద్వారా పంపించే విధంగా అన్ని వెసులుబాటులను అధికారులు చేశారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా వ్యాస పూజ మహా పూర్ణహుతి, బలి ప్రధానంతో శాకంబరి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ పూజారి భద్రకాళి శేషు తెలిపారు.

శ్రీభద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

14 రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న శాకంబరీదేవి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం అమ్మవారు జ్వాలామాలినిగా దర్శనం ఇచ్చారు. నవరాత్రులలో భాగంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ ఈవో శేషు భారతి, ప్రధాన పూజారి భద్రకాళిశేషు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వల్లభ గణపతిని దర్శించుకున్న ఆయన ఆలయంలో కొలువైయున్న శ్రీభద్రకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ మండపం ఆవరణలో వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి యొక్క శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలను ఆయనకు అందజేశారు.

గాంధీ విగ్రహం నుండి రైల్వే ట్రాక్ వరకు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి

సీపీఐ(ఎం) డిమాండ్



నవతెలంగాణ-హన్మకొండ

న్యూశాయంపేట జంక్షన్ నుండి రైల్వే ట్రాక్ వరకు ప్రధాన రోడ్ నిర్మాణాన్ని వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆదివారం న్యూశాయంపేటలోని బస్టాండ్ కూడలి వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీపీఎం పార్టీ కాజీపేట మండల కార్యదర్శి తోట్టే మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణిలు మాట్లాడుతూ న్యూశాయంపేట హంటర్ రోడ్ 31వ డివిజన్ లోని ఇందిరాగాంధీ బస్టాండ్ కూడలి నుండి రైల్వే ట్రాక్ వరకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని బడ్జెట్ కూడా కేటాయించి శిలా ఫలకం ప్రారంభం చేసి సంవత్సరాలు గడిచినా రోడ్ కు అతిగతి లేదని, గ్రేటర్ కార్పొరేషన్ అధికారులకు అనేకసార్లు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజా సంఘాలు సీపీఎం పార్టీగా అనేకసార్లు వినతులు ఇచ్చినప్పటికీ కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు సరిగా లేక కంకర తేలి దుబ్బ దూళితో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సంబంధిత ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగిందని కాని రోడ్డు నిర్మాణం మాత్రం జరగడంలేదని కావున ఇప్పటికైనా కార్పొరేషన్ కమిషనర్ స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేకుంటే న్యూశాయంపేట ప్రజలను ఐక్యం చేసి అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడించడానికి వెనుకాడేది లేదని వారు కార్పొరేషన్ అధికారులకు సీపీఎం పార్టీగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చిగురు శ్రీనివాస్, కుమార్, భాగ్యలక్ష్మి, మూర్తి, లక్ష్మణ్, భాగ్య, వసంత, రాజు, శ్రీను, రమేష్, రాణి, కవిత రమ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి పల్లె ముచ్చట్లు కార్యక్రమంలో చాడ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల లోని పెంచి కలపేట, జిలుగుల, జగన్నాద్ పూర్, దామెర చింతలపెల్లి, ఇంద్రనగర్ గ్రామాలలో గ్రామాలను సందర్శిస్తూ వాడ వాడకు తిరుగుతూ పల్లె ముచ్చట్ల కార్య క్రమంలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సమస్యల వలయంలో బతుకు నీడుస్తున్నారని ఇంకా పూర్తికాని పనులు వద్దాప్య పింఛను,పెన్షన్ కార్డు రాని కొంతమంది మహిళలు, వీధిలైట్లు, స్ట్రీట్ రోడ్లు కావాలని అడుగుతున్న వారు కూడా ఇంకా పల్లెలో ఉండడం బాధ కలిగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామీణ ప్రాంతాల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్రే లక్ష్మణ్ , జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, కామర వెంకట్, మర్రి విజయ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, కంచర్ల సదానందం, ఆరెపల్లి తిరుమల, కర్రే మధు, నిమ్మల మనోహర్, సూర మొగిలి, ముచ్చ తిరుపతిరెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పునరావృతం కాకుండా.. పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు ఇబ్బ ంది పడకుండా ఉండడం కోసం ఆది వారం కరెంటు వైర్ల మీదికి వంగిన చెట్ల కొమ్మలను తీసి వేయడానికి స్థానిక సర్ప ంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. అలాగే వీదిదీపాలు అమర్చి తగిన ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో జూనియర్ లైన్ మెన్ బిక్యా నాయక్, కరంట్ సిబ్బంది ఖాన్, గ్రామపంచాయతీసిబ్బంది, స్థానికులు ఇందిరమ్మ పాషా తదితరులు పాల్గొన్నారు.



మేరు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మండల కమిటీ అధ్యక్షుడిగా తాళ్ల దయానంద్

నవతెలంగాణ-హసన్‌పర్తి

మేరు సంఘం నూతన మండల కార్యవర్గం ఎన్నిక ఆదివారం హసన్‌పర్తిలో మేరు సంఘం జిల్లా కన్వినర్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా మేరు సంఘం కన్వినర్ తాళ్ల సంపత్‌కుమార్ సూచన మేరకు ములుగు జిల్లా మేరు సంఘం కన్వీనర్ గూడూరు బాలాజీ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ముందుగా డివిజన్, మండల కమిటీలకు ఎన్నికలు నిర్వహించారు. రెండు కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన తాళ్ల దయానంద్, ప్రధాన కార్యదర్శిగా ఓదెల రమేష్, కోశాధికారిగా పాడిశెట్టి రాజు, ఉపాధ్యక్షులుగా కనకయ్య, కిషన్, సుధాకర్, ప్రవీణ్, కిశోర్, కార్యదర్శులుగా శ్రీనివాస్, శ్యాంసుందర్, సంతోష్‌కుమార్, సారంగపాణి, మొగిళి, నిర్వహక కార్యదర్శులుగా గూడూర్ సాయిరాం, ప్రశాంత్, శ్రీకాంత్, రమేష్, వెంకటనర్సయ్య, 66వ డివిజన్ అధ్యక్షుడిగా ఓదెల కనకయ్య మేరు, ప్రధాన కార్యదర్శిగా రాయబారపు కిషన్, కోశాధికారిగా ఓదెల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు తెలిపారు. అలాగే 15 మందితో కమిటీ మెంబర్లను నియమించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ శ్రీభద్రకాళి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సం జయ్ ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. భద్రకాళి దేవాలయంలో ఘనంగా జరుగుతున్న శాకంబరి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి విచ్చే సిన ఆయనకు ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి, ఆలయ ప్రధాన పూజారులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

పార్టీ బీమా పథకం కార్యకర్తలకు కొండంత అండ

పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా.. ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-పరకాల

బీఆర్ఎస్ పార్టీ బీమా పథకం పార్టీ కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని ఎమె ్మల్యే నివాస క్యాంపు కార్యాలయంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన పట్టణానికి చెందిన చుక్క రాజు, మండలంలోని వెలంపల్లి గ్రామానికి చెందిన అబ్బు ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులకు రూ.రెండు లక్షల భీమ పథకం చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అభివృద్ధి పరుస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్యకర్తలకు బీమా పథకం చేయడం వలన ఈరోజు మృతి చెందిన కుటుంబాలకు బీమా పథకం ఎంతో సహాయ పడుతుందన్నారు. కార్యకర్తలకు అన్నివేళలా తోడుంటానని, కార్యకర్తల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తానన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోరేది కాంగ్రెస్ పార్టీ: జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-ధర్మసాగర్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని కోరేది ఒక కాంగ్రెస్ పార్టీ అని వరంగల్ జిల్లా డీసీసీబీబ్యాంక్ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని క్యాతంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ తోట్ల రాజుయాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధర్మసాగర్ మండల అధ్యక్షులు కాశీమ్ పాషా, నాయకులు సయ్యద్ కాశీమ్, సయ్యద్ బషీర్, బుర్ర కృష్ణారెడ్డి, ఓదెలు, రవి గుండేటి తీమూర్తి, ముంజల విజయ్, హరికృష్ణ, వినయ్, మహేష్ కుమార్ పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కొత్తగా చేరిన నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్టంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. మనది బడుగు బలహీన వర్గాల పార్టీ , సబ్బండవర్గాలకు న్యాయం చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పిలుపునిచ్చారు. కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం చెబుతూ మీరు ప్రజలలో అనునిత్యం ఉండి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసుకుల శంకర్, కుర్ల మోహన్, దువ్వ విజయ్,బైరి లింగమూర్తి, వేణు యాదవ్, నాగరాజు, రాజు, చంటి, వినయ్, తిరిపతి తదితరులు పాల్గొన్నారు.



టీటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా హనుమకొండ సాంబయ్య నియామకం

నవతెలంగాణ-హనంకొండ చౌరస్తా

జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో శనివారం హనుమకొండ సాంబయ్యకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శిగా నియమాక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అందజేశారు. తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తీసుకునిరావడానికి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ కమిటీలను పునర్నిర్మానం చేస్తూ ఇటీవల రాష్ట్ర, పార్లమెంట్ స్థాయి కమిటీలను ప్రకటించారు. ఈసందర్భంగా కష్టకాలంలో కూడా తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధతతో అంకితభావంతో పనిచేస్తున్న హనుమకొండ సాంబయ్యను చంద్రబాబునాయుడు అభినందించినట్లు, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని రాబోయే ఎన్నికలలో ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం నుండి పోటీ చేసేది తగిన అవకాశం పరిశీలిస్తామని, పార్టీ ప్రస్తుతానికి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా అవకాశం కల్పిస్తున్నామని, ఇచ్చిన పదవిని స్వీకరించి పార్టీ బలోపేతం చేస్తూ పార్టీకి పునర్వైభవం తీసుకువచ్చేందుకు సమిష్టిగా కలిసి పనిచేయాలని నారా చంద్రబాబునాయుడు సూచించినట్లు హనుమకొండ సాంబయ్య తెలిపారు. అనంతరం తనపై నమ్మకంతో రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తనను నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌లకు, తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కి ఐలయ్యయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శామ్యూల్ హానిమన్ వర్ధంతి

నవతెలంగాణ-హన్మకొండ

హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ వర్ధంతి ఆదివారం ఓరుగల్లు హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్, ఐఐహెచ్ పీ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆధునిక యుగంలో వచ్చే ఎన్నో రకాల వ్యాధులు హోమియో మందులతో నయం చేయబడుతున్నాయని, ఒక వినూత్న విప్లవాత్మకత వైద్య విధానాన్ని డాక్టర్ హానిమన్ అవిష్కరించి ప్రజలకు అందిచడం హర్షనియమన్నారు.

డాక్టర్ శ్రీధర్ డాక్టర్ పవన్ కుమాంల కు ఆత్మీయ సన్మానం

డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, సీనియర్ హోమియో ఫిజీషియన్ డాక్టర్ బి.పవన్ కుమా ర్‌లను ఓరుగల్లు హోమి యోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆది వారం ఘనంగా సన్మానించింది. ఇటీవల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమి యోపతి ఫిజీషియన్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా డాక్టర్ బి. పవన్ కుమార్‌లు ఎన్నిక కావడం పట్ల ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈకార్యక్రమంలో ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ రావు, అధ్యక్షులు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ నామసాని రాంబాబు, ఉపాధ్యక్షులు డాక్టర్ పీవీ. కమల కిషోర్, డాక్టర్ కే. రేవతి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ వీవీ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్ . ఈసీ మెంబర్స్ డాక్టర్ డి.మాధవ రావు, డాక్టర్ టి.గీతా లక్ష్మి డాక్టర్ ఆర్.కీర్తి, డాక్టర్ సాయి కృష్ణతదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని సీనియర్ బీజేపీ నాయకులు కంబాల వీరమల్లు, నిమ్మల సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి వారిని సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ తోనే పేదవారికి న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోడి చిన్న వీరన్న, ఉప్పలపాడు సొసైటీ డైరెక్టర్ గాడుద్దుల కేతమల్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షునిగా కల్నన్ బిక్షపతి



నవతెలంగాణ-జనగామ/పాలకుర్తి

మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షునిగా మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన కల్నన్ మాచర్ల బిక్షపతి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సైనిక ఉద్యోగిగా పనిచేస్తున్న బిక్షపతి ప్రజా సేవలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 2020 డిసెంబర్ లో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. జనగామలో ఆదిత్య ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షునిగా కల్నన్ బిక్షపతి ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



విశ్రాంత ఎంపీడీవోను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి: సీపీఎం

నవతెలంగాణ-బచ్చన్నపేట

విశ్రాంత ఎంపీడీవోను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలనీ ఆదివారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద రామకృష్ణయ్య హత్యను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రిటైర్డ్ ఎంపీడీవో మండలంలోని పాలకులు అధికారులు చేస్తున్నటువంటి అవినీతి అక్రమాలను ప్రజల పక్షాన ఉండి ఆర్టిఐ కార్యకర్తగా సమాచారం సేకరించి పోరాడుతున్న రామకృష్ణయ్యను అత్యంత అతి కిరాతకంగా హతమార్చారన్నారు. ఈ హత్య ఉదాంతంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి గిరబోయిన అంజయ్య, ఎవరిని వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు.లేనియెడల సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రామగళ్ళ అశోక్, అన్నబోయిన రాజు, గంగారబోయిన సమ్మయ్య, నాయకులు పర్వతం నరసింహులు, కడకంచి మల్లయ్య, పత్తి హనుమంతు, శోభ, లక్ష్మి పాల్గొన్నారు.

పీఓడబ్ల్యు సంధ్య పై ఉపా కేసు ప్రభుత్వ కుట్ర

రాష్ట్ర అధ్యక్షులు మాధంశెట్టి నాగేశ్వరరావు



నవతెలంగాణ-బయ్యారం

ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ పద్మజాషా, గడ్డం లక్ష్మణ్, తదితర 152 మంది పై ఉపా కేసును నమోదు చేయడం వెనక ముఖ్యమంత్రి జోక్యం ఉందని, సంధ్య తదితరుల పై పెట్టిన ఉప కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షులు మాధంశెట్టి నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపేటలో తాడ్వాయి ఉపా కేసును నిరసిస్తూ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపా కేసులను తెలంగాణ రాష్ట్రంలో విచ్చల విడిగా కెసిఆర్ ప్రభుత్వం వినియోగిస్తూ ఉందని, 2015లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీకి చెందిన 87 మంది పై ఆళ్లపల్లి పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని వివరించారు. నాటినుండి 10 కేసుల వరకు రాష్ట్రంలో ఉపా కేసులు నమోదు చేశారని ఆయన తెలిపారు. ములుగు జిల్లా తాడ్వాయి ఉపా కేసులో రెండు మూడు యేళ్లక్రితం చనిపోయిన వారిని, నాలుగైదు సంవత్సరాలుగా జైల్లో ఉన్న వారిని నిందితులుగా నమోదు చేయబడటం వెనక రాజకీయ కుట్ర దాగిఉందని, ఇది పక్కా కుట్ర కేసేనని పేర్కొన్నారు. గత 40 యేళ్లుగా మహిళా సమస్యల పై పోరాడుతున్న పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాలికి బలపం కట్టుకొని ఉద్యమాన్ని బలోపేతం చేసిందని నేటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి అనేక ధర్నాలు, ఉద్యమాలు, వేదికల పై పోరాడిందన్నారు. టిఆర్ఎస్ అధ్యక్షుడుగా ఉన్న కెసిఆర్‌కు ముఖ్యమంత్రి పదవి భిక్షనుపెట్టడానికి కారణం సంధ్య, ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అని ఆయన తెలిపారు. సంధ్య తదితరుల పై ములుగు పోలీసులు పెట్టిన ఉపా కేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగూరి వెంకన్న, పెనుగొండ రమణయ్య, కుంజ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ ఏడవ వార్డు సభ్యులు పూజారి రమాకాంత్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రమాకాంత్ గౌడ్ మాట్లాడుతూ 2001 నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నానని తెలిపారు. రెండు పర్యాయాలు బిఆర్ఎస్ నుండి గూడూరు గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోయానని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నానని అధినాయకత్వం గుర్తింపు ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభ సందర్భంగా రమాకాంత్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం పట్ల గూడూరు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్ మండల నాయకులు,ప్రజాప్రతినిధుల ఒంటెద్దు పోకడల వల్లే రాజీనామాకు దారితీసిందనే ప్రచారం కార్యకర్తల్లో నెలకొంది. మండల నాయకులు, ప్రజాప్రతినిధుల పోకడల్లో మార్పు రాకుంటే బిఆర్ఎస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు బిఆర్ఎస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నష్ట నివారణ పై అధినాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు కోరుచున్నారు.

5న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ల ఎంపిక

నవతెలంగాణ-బయ్యారం

స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు బయ్యారం మండల స్థాయిలో ఎంపిక ఈ నెల 5 వ తేదీన జరుగుతోందని మండల విద్యాశాఖ అధికారి పూల్ చంద్ తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశానికి 1-9-2013 నుండి 31-8-2014 మధ్య పుట్టిన వారు, 3వ తరగతి పాస్ అయిన వారు మాత్రమేనని, 5వ తరగతిలో ప్రవేశానికి 1-9-2012 నుండి 31-8-2013 మధ్య పుట్టి 4వ తరగతి పాస్ అయిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. ప్రవేశం కావాల్సిన విద్యార్థులకు మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ బయ్యారం నందు 5 వ తారీఖున ఉదయం 9 నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి గల క్రీడాకారులు స్టడీ, పుట్టిన రోజు ధృవీకరణ పత్రంతో హాజరు కావాలని, ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపికలో మండల పరిధిలోని పీడీ/పీఈటీలు పాల్గొని ఉత్తమ క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపాలని సూచించినట్లు తెలిపారు. వివరాలుకు స్థానిక ప్రధానోపాధ్యాయులు వి.లింగరాజును సంప్రదించాలని కోరారు.


జులై 11న సీత్లా పండుగను జరుపుకోవాలి



నవతెలంగాణ-బయ్యారం

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయని, ప్రకృతిని పూజించడం, ప్రేమించడం ప్రత్యేకత అని, అలాగే పండుగ సందర్భాల్లో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందని, ప్రతి సంవత్సరం పెద్ద పుసల కార్తె మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్ల పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ఈ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి జూలై 11వ తారీఖున జరుపుకోవాలని సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా సేవాలాల్ సేన గిరిజన మత పెద్దలు, విద్యావంతులు వివిధ ప్రసారవిస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారని, అయితే గిరిజనులకు తాము జరుపుకునే పండగల్లో మొదటి పండుగా సీత్ల పండుగ కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు బానోతు రవీందర్ నాయక్, అంగోతు శ్రీను నాయక్, లింగా నాయక్, సక్రు నాయక్, ఆదిత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మహబూబాబాద్ సమగ్ర స్వరూపం పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, భాషా సాహిత్యాలు, పురావస్తు కట్టడాలు, జిల్లా ప్రముఖులు మొదలైన వివిధ రంగాల గురించి తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న గ్రంథాల పరంపరలో రూపొందించిన మహబూబాబాద్ జిల్లా సమగ్ర స్వరూప గ్రంథావిష్కరణ ఆదివారం నూతన కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఘనంగా జరిగింది. కలెక్టర్ కె.శశాంక, శాసనమండలి సభ్యులు టి.రవీందర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు వివిధ అంశాల పైన పుస్తక పఠనం అలవాటు చేయాలని, మనదైన సాహిత్యం, సమాజం, నైతిక విలువలు, మానవ సంబంధాల గురించి బాల్యంలోనే అవగాహన కలిగించాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా ప్రాచీన, ఆధునిక సాంస్కృతిక, చారిత్రక వారసత్వ సంపదను 56 వ్యాసాల రూపంలో నిక్షిప్తం చేసిన తెలంగాణ సారస్వత పరిషత్తు వారి కృషి అభినందనీయమని తెలిపారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు ఈ గ్రంథాలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసి అందజేస్తామని హామీ ఇచ్చారు. శాసనమండలి సభ్యులు రవీందర్ రావు మాట్లాడుతూ మహబూబాబాద్‌కు తెలంగాణలో విశిష్టమైన స్థానం ఉందని, ప్రాంత ప్రత్యేకతను నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రి స్థాయిలో ప్రయత్నించి జిల్లాను సాధించుకున్నామని తెలిపారు. మనుషుల మధ్య సంబంధాలు క్షీణించి పోవడం సమాజానికి మంచి పరిణామం కాదని, మనుషుల మధ్య ప్రేమ, అభిమానం, సత్సంబంధాలు ఉన్నప్పుడే ఆత్మహత్యలు, పరస్పర కలహాలు నివారించడం సాధ్యమని అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య అధ్యక్షో పన్యాసం చేస్తూ పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా విభజించిన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు స్ఫూర్తితో, సురవరం ప్రతాపరెడ్డి రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్ర ప్రేరణతో తాము జిల్లా సమగ్ర స్వరూప గ్రంథాలను తీసుకొస్తున్నామని, ఇప్పటివరకు 12 జిల్లాల గ్రంథాలు పూర్తయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, సహకార శాఖ అధికారి సయ్యద్ ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు. కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ మద్దెర్ల రమేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన సమావేశంలో సభ్యులు గుండెల రాజు అనుసంధానం చేశారు చేశారు. వ్యాస రచయితలను, కోర్ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా పరిషత్తు తరపున ఘనంగా సత్కరించారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి






నవతెలంగాణ-మహబూబాబాద్

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ గృహాలు, పింఛన్లు, దళిత బంధు, గిరిజన బంధు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా నయకులు నల్లపు సుధాకర్, గిరిజన సంఘం నాయకులు మాలోతి కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. కురవి మండలంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లచ్చిరాం తండా, తులసి తండా, లింగయ్య తండాలో సర్వే నిర్వహించారు.ధరణిలో ఉన్న లోపాలను సరి చెయ్యాలని, రైతులకు లక్ష రూపాయలు వెంటనే మాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు. జూలై 3న మహబూబాద్ కలక్టరేట్ వద్ద జరుగు మహాధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఈ సర్వే కార్యక్రమంలో నాయకులు దేవా నా యక్, బాదావతుసురేష్, బోడ సురేష్, పవన్, కళ్యాణ్, రాజా, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : పేద ప్రజల సమస్య పరిష్కరించాలని సోమవారం నిర్వహించబోయే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఈసంపల్లి సైదులు తెలిపారు. మండలంలో గత వారం రోజులుగా సర్వేలో నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విఫలం చెందిన అనే విషయంపై ఆదివారం సమావేశాన్ని నిర్వహించడం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గత తొమ్మిది సంవత్సరాల కాలంలో పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మరొకవైపు ప్రభుత్వ భూములు భూకబ్జాదారుల చేతుల్లోకి పోతున్నా చూసి చూడనట్లు ఉంటూ కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను కాపాడడంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దాడికి దిగుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఎంపీటీసీ రమణారెడ్డి



నవతెలంగాణ-దంతాలపల్లి

అక్రమంగా నా భూమిపై నా ఇంటిపై దౌర్జన్యంతో వస్తున్న వాల్యా తండా గిరిజనులు తమ భూమిగా ఆధారాలు చూపిస్తే భూమిని వదులుకుంటానని బీర్శేటిగూడెం ఎంపీటీసీ రమణారెడ్డి అన్నారు మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1970లో భూమిని కొనుగోలు చేసి అప్పటినుండి కాస్తులో ఉంటూ ప్రభుత్వం అందించిన వివిధ రకాల పట్టా పాస్ పుస్తకాలను పొంది ఉన్నప్పటికీ కొన్ని రాజకీయ శక్తులు కూడగట్టుకుని నాపై కావాలని ఆరోపణలు చేస్తూ మమ్మల్ని భయం బ్రాంతులకు గురి చేస్తూ ఇంటిపై కూడా దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు న్యాయ విచారణ చేపట్టి నాకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వల్లద్రి మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయడంలో ప్రభుత్వాలు విఫలం


ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బీరు యాకయ్య



నవతెలంగాణ-నెల్లికుదురు

ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర నాయకుడు బీరు యాకయ్య,మండల కోఆర్డినేటర్ పులి సోమయ్య కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు మహబూబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలో ఈనెల ఐదున నిర్వహించబోయే జిల్లా సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక విశ్రాంతి భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దూల వెంకన్న ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని వారు ప్రశ్నించారు. గతంలో వర్గీకరణ చేస్తామంటూ కాలయాపన చేశారు తప్ప దళిత ఎస్సీల వర్గీకరణ చేయడంలో జాప్యం చేస్తూ మోసం చేశారని అన్నారు. ఇకపై మోసం చేస్తే ఊరుకునేది లేదని ఈయన రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. మహబూబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలో నిర్వహించబోయే జిల్లా సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఈ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాతంగి వెంకన్న, వెంకటయ్య, ఉప్పలయ్య, రాజేష్, రాజు, సురేష్, పాల్గొన్నారు.

చదువుల తల్లికి చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన చదువుల తల్లి, పేదింటి బిడ్డ చెరిపెల్లి శ్రుతికి అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత నిచ్చింది. నీట్ యూజీ ఎంట్రన్స్‌లో 454 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ఎస్సి కేటగిరీలో 9,292 ర్యాంక్‌తో సత్తా చాటింది. చదువుని కొనసాగించాలంటే తగిన ఆర్థిక స్తోమత లేనందున దాతల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో శ్రీతికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,జనరల్ సెక్రటరీ జీడి హరీష్‌లు రాపాక స్వాతి నాగరాజు సహకారంతో 5 వేలు సహాయాన్ని అందించారు. మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : సీపీఎం

నవతెలంగాణ-లింగాలఘనపురం

విశ్రాంతి ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్య ఘటనపై సిటింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యుడు తోటి దేవదానం మాట్లాడుతూ పేదల పక్షనా నిజాలను బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో విశ్రాంతి ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య ఆర్టిఐ సమాచారం ద్వారా గోపాల్ నగర్ 174సర్వే నెంబర్‌లో 8ఎకరాల భూమిని వెలికి తీసినందుకు గిరిబోయన అంజయ్య సుపారితో కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సిపిఎం నాయకులు శంకరయ్య, యాదగిరి, భిక్షపతి, రమేష్, వెంకటయ్య, గిరి, రాంచందర్, సామేల్, తదితరులు పాల్గొన్నారు.







కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చించివేత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని మాటేడు గ్రామంలో ఖమ్మంలో జరిగే సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న అనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను టిఆర్ఎస్ గుండాలు చించి వేశారని మాటేడు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇలాంటి గూండా రాజకీయాలు ఫ్లెక్సీ చింపి వేయటాలు ఎప్పుడు జరగలేదు. ఆదివారం ఝాన్సీరెడ్డి పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారు అనే భయంతో అక్కసుతో ఇలాంటి దారుణాలకు చేస్తున్నారు. ఇకముందు ఇలాంటి దాడులు దారుణాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు నలమస మహేష్, రమేష్, బొల్లం రాములు, నరసింహారెడ్డి, శివరాత్రి యాకయ్య, నవీన్ హెచ్చరించారు.

బీఆర్ఎస్ పార్టీ పైన తప్పుడు ఆరోపణ చేస్తే సహించం...

మాటేడు గ్రామంలో ఫ్లెక్సీలు ధ్వంసం చేశారని అభియోగంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ పై చేసిన తప్పుడు ఆరోపణలు ఖండిస్తున్నాం. మాటేడు గ్రామంలోని కాంగ్రెస్ అంతర్గత కొట్లాటలో భాగంగా కార్యకర్తల ఫోటోలు లేవని భావించి, వారిలోని ఇంకో వర్గం ఫ్లెక్సీలు చింపివేసుకొని దాన్ని బిఆర్ఎస్ పార్టీ పైన అంటకట్టడం తప్పు, ఈ సంఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని కోరుతున్నాం. ఈ సంఘటనకు సంబంధంలేని బిఆర్ఎస్ పార్టీ, పైన మంత్రి దయాకర్ రావు పైన తప్పుడు ఆరోపణ తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాం. ఫ్లెక్సీ చింపివేసే సంస్కృతి బిఆర్ఎస్‌కి లేదు, అట్లాంటి సంస్కృతి ఏదైనా ఉన్నదంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకి వర్తిస్తుంది అని నాయకులు శ్రీనివాస్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

కానిస్టేబుల్ రాత పరీక్షలో మెరిట్ సాధించిన వేణు



నవతెలంగాణ-గార్ల

పొట్ట కూటి కోసం కూలీ పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలైన విషాద సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు,గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నూనావత్ వేణు(24) తన తండ్రి కేవుల్యాతో కలిసి ఖమ్మం ప్రాంతంలో సెంట్రింగ్ కర్రలు కట్టడానికి కూలీ పనులకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఖమ్మం-సూర్యపేట ప్రధాన హైవే రహదారిపై నాయకన్ గూడెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వేణు అక్కడికక్కడే మరణించాడు. వేణు తండ్రి కేవుల్యాకు బలమైన గాయాలు కాగా హుటాహుటిన అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. పేద గిరిజన కుటుంబానికి చెందిన వేణు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షల ఫలితాలలో 133 మార్కులతో మెరిట్ సాధించి కానిస్టేబుల్ నియామక తుది జాబితా కోసం ఎదురు చూస్తున్నాడు.వేణు చదువులలో ముందు ఉంటూ గ్రామంలో ప్రతీ ఒక్కరితో అన్యోన్యంగా ఉండే వారు. కానిస్టేబుల్ పరీక్షలలో మెరిట్ మార్కులు సాధించిన వేణుకి ఈ సారి కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని కుటుంబ సభ్యులు, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ భావిస్తున్న తరుణంలో విధివక్రీకరించి వేణు మృత్యువాత పడ్డారని ప్రజలు వాపోయారు. ప్రభుత్వ జాబ్ సాధించాలని పట్టుదలతో మొన్నటి వరకు కష్టపడి చదివి పరీక్షలు రాసిన వేణు ఇటూ కుటుంబానికి ఆసరాగా ఉంటూ కూలీ పనులకు వెళ్ళి కుటుంబానికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉన్నారు. రోజు లాగే కూలీ పనులకు వెళ్ళి వస్తారనుకున్న వేణు రోడ్డు ప్రమాదంలో మరణించి శవమై వస్తాడని ఊహించలేదని వేణు తల్లి భద్రమ్మకుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని బాలనాగరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి పలువురు దాతలు విరాళాలు అందించినట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ శివరాత్రి బాలస్వ తెలిపారు.ఆదివారం కమిటీ సభ్యులతో కలిసి గ్రామంలో పలువురు వద్ద చందాలు వసూలు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రేషన్ కార్డు హెూల్డర్ దుర్గ మాత ఆలయానికి చెల్లించాలని తీర్మానం చేసిందనీ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని వైద్యులు లీల చక్రపాణి దంపతుల వద్ద 11,000 రూపాయలు,నూకల తేజ రవీందర్ రెడ్డిలు 11000, ఎర్రోజు సుజాత శ్రీనివాస్‌లు 5000, అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి స్వతహాగా ముందుకు వచ్చి దాతలుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగిల్ ఆంజనేయులు, రాపల్లి జనార్ధన్,కొప్పురవు శ్రీనివాస్ రెడ్డి, గౌరారం కనకయ్య తదితరులు ఉన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవో మడర్ దోషులను కఠినంగా శిక్షించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య మడర్ వెనకాల ఉన్న దోషులందరినీ కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జిల్లా సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కనుక రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూకబ్జా కూనికోర్ గిరబోయిన అంజయ్య భార్య భాగ్యలక్ష్మిని జనగామ జెడ్పి వైస్ చైర్మన్ పదవి నుంచి బర్తరఫ్ చేసి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన నైతికతను నిరూపించుకోవాలన్నారు. గంగరబోయిన సుభద్ర దారుణ హత్య విషయంలో జనగామ ఆసుపత్రి డాక్టర్స్ ఇచ్చిన తప్పుడు నివేదిక వెనక జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి డాక్టర్ సుగుణాకర్ రాజు పాత్ర ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల ప్రకారం డాక్టర్ సుగుణాకర్ రాజును జిల్లా ఆసుపత్రి సూపరెంటెంట్ పదవిని నుండి తొలగించాలి అని డిమాండ్ చేశారు. గంగరబాయిన సుభద్ర పోస్టుమార్టం విషయంలో తప్పుడు పోస్టుమార్టం రిపోర్టు ఇచ్చిన వైద్యుడు డాక్టర్ రాహుల్ డాక్టర్ ప్రదీప్‌లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఎర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్ మాట్లాడుతూ డాక్టర్ సుగుణాకర్ రాజు వెంటనే పదవి నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అలాగే తెలంగాణ మెడికల్ కౌన్సిల్ డాక్టర్ సుగుణాకర్ రాజును ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేటికీ విధుల నుంచి తొలగించకపోవడం చూస్తుంటే తెలంగాణ మెడికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వి గారు అలాగే హెల్త్ మినిస్టర్ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దీని వెనకాల పాత్ర ఉన్నట్టు అనిపిస్తుందని సీపీఎం నాయకులు ఆరోపించారు. సీనియర్స్ అయిన డాక్టర్ల బృందం అందులో ఒక సివిల్ సర్జన్ ఒక గైనకాలజీ మహిళ డాక్టర్ అలాగే ఫోరెన్సిక్ వైద్య బందం డాక్టర్లు ఉండి జిల్లా ఆసుపత్రి సూపరెంటెంట్ పర్యవేక్షణలో పకడ్బందుగా జరపాలి కానీ తూతూ మంత్రంగా జరిపి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ కార్యదర్శి దూసరి నాగరాజు,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, కనక చారి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ్ పల్లి గ్రామాన్ని ఐలోని మండలంలో కలపాలి


గ్రామ ప్రజలు పోస్ట్ కార్డుల ద్వారా సీఎంకు వినతి



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని రఘునాథపల్లి గ్రామం హనుమకొండ జిల్లా అతి సమీపంలో ఉన్నది. జఫర్గడ్ మండలం జనగామ జిల్లాలో కలపడం వల్ల, రఘునాథ్ ప ల్లి గ్రామం జనగామ జిల్లాకు 80 కిలోమీటర్లు దూరం ఉంటుంది. వెంటనే రఘునాథ్ ల్లి గ్రామాన్ని కొత్తగా ఏర్పడ్డ ఐలోని మండలంలో కలపాలని ఆదివారం మండలంలోని రఘునాథ్ పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు ఫ్లెక్సీలు ప్రదర్శించి, పోస్ట్ కార్డుల ద్వారా సీఎం కేసీఆర్‌కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జాఫర్గడ్ మండలం జనగామ జిల్లాలో ఉండడం వల్ల, రఘునాథ్‌పల్లి గ్రామం ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. నిత్యం అతి సమీపంలో ఉన్న హనుమకొండ జిల్లాకు ప్రతి అవసరానికి వెళ్లడం జరుగుతుంది. దూరంలో ఉన్న జనాభా జిల్లాకు వెళ్లాలంటే రవాణా సౌకర్యాలు కూడా ఖర్చు ఖర్చు అధికం అవుతుందని తెలియజేశారు. జనగామ జిల్లాలో ఉండడం వల్ల పేద ప్రజలు అందరూ అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే అనుమకొండ జిల్లాలో ఉన్న ఐలోని మండలంలో రఘునాథ్‌పల్లి గ్రామాన్ని కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ జేఏసీ నాయకులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి. ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎడ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.


మృతునికి నివాళులర్పించిన వీడీసీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామ అభివృద్ధిని కాంక్షించే నిజమైన శ్రామికుడు, నిష్కల్మషమైన మనసత్వం కలిగిన మహెూన్నతు డు, మండల కేంద్రానికి చెందిన కడ కంచి కుమార్ పార్థివ దేహం పై పూ లమాలలు వేసి ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ బృందం నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి కమిటిలో అత్యంత క్రియాశీలకంగా శ్రమించిన కుమార్ మరణించడం విచారకరం.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి మా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేయడం జరిగింది. చిన్నోల్లా పెద్దోళ్ల అని చూడకుండా, నేను అనే అహం లేకుండా చెప్పిన పనిని పూర్తిచెసే వ్యక్తి, ఎక్కడ కలిసినా ఆప్యాయంగా ప్రేమగా పలకరించే వ్యక్తి కడకంచి కుమార్ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రారంభం నుండి నేటి వరకు తాను చేసిన శ్రమ చారిత్రాత్మకం..! నివాళులు అర్పించిన వారిలో నాతోపాటుగా ఈనాడు రిపోర్టర్ వీరన్న, వీడీసీ అద్యక్షులు వంగ మురళి, పూర్వ అధ్యక్షులు చెన్నూరి మల్లేశం, బొయిని రమేష్, ఎదునూరి నాగరాజు, మేడ తిరుమ లేష్, రాగల్ల శ్రీహరి, ఆకుల రవి, పడమటింటి రమేష్, కడకంచి నర్సింహులు, రాములు, కర్రె కృష్ణ, కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమృత రెడ్డి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో ఆకస్మికంగా చనిపోయిన గ్రామ పెద్దలు తగిర అమృత రెడ్డి పార్థివ దేహానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ వీర బోయిన కవిత-సంపత్, మాజీ ఎంపిటిసి మంగి లాల్, బిఆర్ఎస్ నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, ధరంసోత్ కిషోర్, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

భరత్ చంద్రారెడ్డి నివాళులు



అమృత రెడ్డి భౌతికయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదివారం సందర్శించి నివాలులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన ఎంపీటీసీ...

తగిర అమృత రెడ్డి స్వర్గీస్తులైన సందర్భంగా వారి భౌతిక ఖాయానికి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి, ఎంపీటీసీ మోహన్ జీ బానోత్ పూల మాలతో నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు తగిరా నిర్మల రెడ్డి, రమేష్, ఉపేందర్ రెడ్డి, భాస్కరరావు, నాగార్జున రెడ్డి, శీను, ఎంకన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన రమేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఇస్లావత్తండా గ్రామ పంచాయతీ కి చెందిన ధరంసోత్ రమేష్ కు గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ స్తంభాలు ఎక్కి పని చేస్తుండగా జారి కింద పడగా కాలుగు గాయమై వరంగల్ లో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన రమేష్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంట్ డిపార్ట్‌మెంట్‌లో అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న రమేష్‌ను ప్రభుత్వం ఆయనకు చికిత్స అందించిన వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టి వెంట ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా ప్రధాన కార్యదర్శి సావిత్రి, మండల బిసి సెల్ నాయకులు వెంకన్న, సొసైటీ డైరెక్టర్ బోడ మహేష్, కత్తుల ఐలయ్య, వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న, తండా గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జనగామ, మహబూబాబాద్

సోమవారం 03 జూలై 2023

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని గుడిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలో జమ్మల తండా నివాసి భానోత్ పిక్ల 60 అనారోగ్యంతో మృతి చెందడంతో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ భౌతికయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ శోభనాయకుబ్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉదావత యాకూబ్, బానోత్ రాము, వాంకుడు వెంకన్న లాక జనార్దన్ రాజు బిక్షపతిపుష్ప నాదం, అశోక్, పుష్ప నాదం, తదితరులు పాల్గొన్నారు .

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల ధోబి సేవలను ఇకపై రజక సొసైటీలకు ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై రజక సంఘం మండల కమిటీ హర్షిస్తూ ఆదివారం మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షులు జాలిగపు అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, క్రీడా హాస్టల్లు, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బి, పోలీసు శాఖ, డిఎంఈ, డిహెచ్ఏ, టివివిపి ఆస్పత్రిలోని ధోబి సేవలను రజక సొసైటీలకు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ నిర్ణయం పై బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, ప్రశాంత్, సాంబయ్య, పున్నం అశోక్, అరవింద్, అఖిల్, సాయి, చరణ్, వేణు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

ఈ నెల 8న వరంగల్ పర్యటనకు రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాజీపేటలో వ్యాగన్ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించు బహిరంగ సభకు స్థల పరిశీలన కోసం కళాశాలకు వచ్చిన కేంద్ర పర్యటన శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయానికి వచ్చినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు కేంద్రమంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సందర్శకుల పుస్తకంలో కళాశాలపై తన అభిప్రాయాన్ని రాసి సంతకం పెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్యబన్న ఐలయ్య కళాశాల యొక్క చారిత్రక ఉన్నతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు ఎంతో చారిత్రక పేరు ఉందని 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన కళాశాలకు రావడం ఆనందంగా ఉందన్నారు. వరంగల్ ఆర్ట్స్ కళాశాల పేరు తెలియని వారు ఉండరన్నారు. కళాశాలకు వచ్చిన వారిలో బిజెపి హనుమకొండ అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, ప్రేమేందర్ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు కళాశాలకు వచ్చిన వారిలో ఉన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-మట్టెవాడ

ఆషాఢ శుద్ధ పౌర్ణమి శాకంబరి వ్యాస (గురు) పూర్ణిమను పురస్కరించు కుని, సోమవారం నందా ఫౌండేషన్, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి పీఠం ఆధ్వర్యంలో సాయంత్రం 8 గంటలకు, భద్రకాళి ఆర్చిగేట్ వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఫౌండేషన్ చైర్మన్, సరస్వతీ పీఠం ఆచార్యులు పవన్ కుమార్ శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా, అమ్మవారు శాకంభరిగా లోకం యొక్క ఆకలిని తీర్చడానికి ఎన్నుకున్న పర్వదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యములో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని వితరణను ప్రారంభిస్తారని, ఈ పౌర్ణమి నుండి ప్రతి పౌర్ణమికి క్రమం తప్పకుండా అన్న ప్రసాద వితరణ ను నిర్వహిస్తామని జ్ఞాన సరస్వతీ దేవి పీఠం కమిటీ సభ్యులు అందరూ సంయుక్తంగ నిర్ణయం చేశారని తెలిపారు. ఈ సందర్భంలో ఆచార్య పవన్ కుమార్ శర్మ, డాక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, భాయికర్ లోకేష్ రావు, జిల్లా భాస్కర్ రావు, రావికంటి అశోక్, దేవా అరవింద్ బాబు, కాసం శ్యామ్ సుందర్, కాసం పున్నం చందర్, చకిలం దయానంద్ కమిటీ మెంబెర్స్ అందరూ పాల్గొన్నారు.


ప్రతిష్ట పెంపొందించే విధంగా విధి నిర్వహణ చేయాలి : ఎస్పీ పూజ



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజలకు సేవచేయాలనే తపనతో పాటు పోలీస్‌ల ప్రతిష్ట పెంపొందించే విధంగా పోలీసుల విధినిర్వహణ ఉండాలి అని మామునూరు పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ ఎస్పీ పూజా అన్నారు. , పోలీస్ శిక్షణ కళాశాలలో 372 మంది పిసిటు హెచ్ సి, 6 వారాల శిక్షణ ముగింపు కార్యక్రమము, కళాశాల ఆడిటోరింలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పోలీసులు తమ విధి నిర్వహణలో ప్రజలపక్షాన న్యాయం జరిగే విధంగా ఉండాలని నిస్వార్థంతో ప్రజలకు సేవ చేసి పోలీసుల ప్రతిష్టని పెంచాలని అన్నారు. పదోన్నతి పొంది బాధ్యతాయుతమైన, విధినిర్వహణలో, మానవీయ కోణంలో పోలీసులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, డిఎస్పీలు, రమేష్, రవీందర్, శ్రీనివాస్, బికపతి, సిఎల్ఐలు నరేష్, రవీందర్, రాజ్యలక్ష్మి, నారేష్కుమర్, సిడిఐలు, చంద్రశేఖర్, నవీన్, ఆర్ఎస్ఐ దశరథ్, డాక్టర్ సుధీర్, ఫార్మా సిస్ట్,వెంకటేశ్వర్లు, సిబ్బంది, అధికార పీఆర్ఓ రామాచారి పాల్గొన్నారు.


ప్రమాదాల నివారణ పోలీసుల లక్ష్యం : సీఐ బండారి



నవతెలంగాణ-ఆత్మకూర్

అతివేగం అజాగ్రత్త వల్ల జరుగుతున్న ప్రమాదాల నివారణే పోలీసుల లక్ష్యమని స్థానిక సీఐ బండారి కుమార్ అన్నారు.ఆదివారం ఆత్మకూరు శివారులో 163 జాతీయ రహదారి పై వాహనాల తనిఖీలను నిర్వహించి సరైన పత్రాలు లేని వాహనాల పై జరిమానా విధించారు. అనంతరం వాహనదారులకు పలుసూచనలు, సలహాలను ఇచ్చారు.సీఐ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనాలకు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు.జాతీయ రహదారి కావడంతో వాహనదారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ బండారి కుమార్ సూచించారు. రెగ్యులర్‌గా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాల నివారణ కోసం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి నడిపినట్టయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. యువకులు అతివేగం,అజాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నారని వారి పై దృష్టి సారించి కేసులు నమోదు చేస్తే భవిషత్తులో ఎలాంటి ఉద్యోగాలు రావన్నారు. యువత పోలీసులకు సహకరిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడుపవద్దని అన్నారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని అన్నారు.ఈ వాహనాల తనిఖీలలో ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సాయిచంద్‌కు కోవ్వత్తులతో ఘన నివాళి



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయి చందు కు ఆత్మ శాంతించాలని ఆదివారం పర్వతగిరి మండలం లోని వడ్లకొండ గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు వల్లం దాసు రంగయ్య కుమార్, చిన్న రంగయ్య, వెంకన్న, గ్రామ యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఖమ్మం జనగర్జనకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

















నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగే జన గర్జన సభకు పాలకుర్తి నుండి కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. జన గర్జన సభకు తరలి వెళ్లిన వాహనాలను ఆదివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి గౌడ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జనగర్జన సభలో అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో చేరుతుందని తెలిపారు. ఝాన్సీరెడ్డి చేరికకు మద్దతుగా పాలకుర్తి మండలం నుండి సుమారు 4000 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి ఖమ్మంకు తరలి వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

నరసింహులపేట : నరసింహుల పేట మండలం కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుండి జన గర్జన సభను ఖమ్మం జరగబోయే సభకు నరసింహుల పేట మండలం కేంద్రం నుండి సుమారు 2000 మందితో కాంగ్రెస్ కార్యకర్తలు ఖమ్మం బయలుదేరారు అనంతరం మండల కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి. ఇందిరాగాంధీ విగ్రహానికి డోర్నకల్ కాంగ్రెస్ ఇంచార్జి రామచంద్రనాయక్ పూలమాలలు వేసి. ఎంపీటీవో కార్యాలయం నుండి సెంటర్ వరకు ర్యాలీ తీశారు అనంతరం రామచంద్రనాయక్ మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గంలో గ్రామాలలో అధికార పార్టీ నేతల అలజడలు ఎక్కువవుతున్నాయని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని అమసల ఆశయ సాధన కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జినూకల రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఎండి ఖాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురు. ఏరా నాగి రమేష్, రవీందర్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి బయలుదేరిన ఖమ్మం బహిరంగ సభకు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే రాహుల్ గాంధీ సభకు కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుండి భారీగా జనం తరలి వెళ్లారు. వాహనశ్రేణిని ఝాన్సీ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఝాన్సీ రెడ్డి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బస్సులు,కార్లలో బయలుదేరివెళ్లారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. సభకు తరలి వెళ్లిన వారిలో మాజీ టీపీసీసీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు,కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,ఏఎంసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి, చెవిటి సధాకర్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్,జిల్లా నాయకులు చాపల బాపు రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, కందాడి అశోక్ రెడ్డి, మేకల కుమార్,అచ్చిరెడ్డి,సుదర్శన్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి ననాయక్, దేవేందర్ నాయక్,నాయకులు అలువాల సోమయ్య, తాళ్లపల్లి బిక్షం గౌడ్, తూనం శ్రావణ్, రాయిపల్లి రాజు, దేవేందర్ రాజు, మాలోత్ సునీత,యూత్ నాయకులు రాజేష్ యాదవ్, కృష్ణ, అభిరామ్, పట్టణంతో పాటు అన్ని గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్ నాయకత్వంలో నాలుగువేల మంది...
మురళి నాయక్ నాయకత్వంలో రెండు వేల మంది...
కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఖమ్మం జిల్లాలో నిర్వహించే ప్రజా గర్జన సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో 4వేల పైచిలుకు కార్యకర్తలను కార్లలో ఆటోలలో టాటా మ్యాక్సీలో తరలించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి తెలిపారు డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో కారులలో తుఫాన్‌లో టాటా మ్యాజిక్ ఆటలలో సుమారు 2000 మందిని తరలించినట్లు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడంలో విఫలం చెందిందని ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజా గర్జన సభతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, ఎస్సీ సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ తుళ్ల ప్రణయ్, కిసాన్ మండల అధ్యక్షులు పూర్ణచందర్, ఓబీసీ మండల అధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్, నెల్లికుదురు పార్టీ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, ఇట్టే దేవేందర్ రెడ్డి, జాగిరి యాక సాయిలు, బండారి మల్లయ్య, పల్లె యాకన్న, మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్, పయ్యాల బిక్షం, గుగులోతు వెంకన్న, ఆకుల నాగన్న, జై భీమ్ అధ్యక్షులు బూరుగుల రజిని మౌలానా పర్వతం రాజేష్ మంగీలాల్ లాల్ సింగ్

కాంగ్రెస్ పాలనలోనే బంగారు తెలంగాణ సాధ్యం
కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్‌కుమార్

హసన్‌పర్తి : కాంగ్రెస్ పాలనలోనే బంగారు తెలంగాణ సాధ్యమని కాంగ్రెస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్‌కుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి నుంచి ఛలో ఖమ్మం జనగర్జన సభకు ఆదివారం కాంగ్రెస్ డివిజన్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ యాత్రను ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల పాలైందని, కేసీఆర్ కుటుంబమే బంగారు కుటుంబంగా మారిందన్నారు. అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రకటించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు ఇచ్చిన మాటతప్పిన కేసీఆర్ కుటుంబానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో చెంప పెట్టులా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షులు వెంకటస్వామి, ఎర్రగట్టుదేవస్థానం మాజీ చైర్మన్ జన్ను రవీందర్, హసన్‌పర్తి మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దూడల ప్రకాష్, కోడెల మురళి, జన్ను రమేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, 66 డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ తరపున సుమారు 12 వాహ నాల్లో కాంగ్రెస్ మండల పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఆదివారం బయలుదేరారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, తురుకల సోమారం ఎంపీటీసీ సరోజన, లచ్చు నాయక్, పర్వతగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కూ సం రాంచందర్, కల్లెడ అధ్యక్షులు రాణాప్రతాప్, మండల నాయకులు, గ్రామాల నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ సభకు తరలివెళ్లారు.

నడికూడ : ఖమ్మంలో జరగనున్న తెలంగాణ ప్రజా గర్జన సభకు కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బయలుదేరిన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ కార్యక్రమానికి నడికుడా మండల ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు, నడికూడ మండల కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్, యూత్ అధ్యక్షులు అప్పంకుమారస్వామి, నడికుడా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోడెపాక ప్రశాంత్, రాయపర్తి ఎంపీ టీసీ పార్నెం శ్రీలత మల్లారెడ్డి, చర్లపల్లి సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి, నర్సక్కపల్లి అధ్యక్షులు జుక్కజువా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శితలంగవ రాజు, యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు గుర్రాల సంబరెడ్డి, కోడెపాక ఐలయ్య, వెల్లంపల్లి శ్రీను, జీల శ్రీనివాస్, గడల రమేష్, భాస్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరకాల : రాష్ట్రంలోని ఖమ్మంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జనగర్జనకు పరకాల పట్టణ ,మండల కేంద్రం నుండి పార్టీ శ్రేణులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని నిరూపించుటకు భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో జన గర్జన బహిరంగ సభను ఏర్పాటు చేయగా రాష్ట్ర నలుమూలల నుండి అధిక స్థాయిలో పార్టీ శ్రేణులు వస్తుండడంతో భారీ సభ విజయవంతం కొరకు పరకాల మండల కేంద్రం నుండి బయలుదేరి వెళ్లడం జరిగిందని, అదేవిధంగా సిఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పీపుల్స్ మార్చ్ ముగింపు సభ అదేవిధంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న సందర్భంగా సభను విజయవంతం చేయుటకు బయలుదేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రామ్మూర్తి, నాయకులు చంద్రమౌళి, రాజేశ్వరరావు, తిరుపతి రావు, సదన్ కుమార్, రవి సంపత్, మహేందర్ తదితరులు ఉన్నారు.



ప్రాణ దాతలు డాక్టర్‌లు, ఆర్థిక వ్యవస్థ అంబాసిడర్‌లు సీఏలు : పృథ్వీరాజ్

నవతెలంగాణ-కెయు క్యాంపస్

ప్రాణ దాతలు డాక్టర్‌లు ఆర్థిక వ్యవస్థ అంబాసిడర్‌లు సీఏలు అని వాసవి క్లబ్ రీజియన్ 4 చైర్మన్ డాక్టర్ వల్లాల పథ్వి రాజు అన్నారు, వాసవి క్లబ్ క్వీన్ వనిత హనంకొండ అధ్యక్షులు తాటికొండ కృష్ణవేణి అధ్యక్షతన, కాకతీయ కాలనీ, శ్రీ సీతారామజనేయ స్వామి దేవస్థానం, హనంకొండలో నిర్వహించిన 'డాక్టర్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే'లో ముఖ్య అతిదిగా విచేసి సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు, దైవంతో సమానమైన వృత్తి వైద్యంఅని, తన, మన, పర బేధం లేకుండా ప్రతి ఒక్కరిని చూడగలగటం గొప్ప లక్షణం అని, అది కేవలం డాక్టర్‌లకు సాధ్యం అన్నారు. కోవిడ్ అనంతరం అ వృత్తి పట్ల ప్రజల్లో మరింత అభిమానం ఏర్పడింది అన్నారు. ఛార్టర్డ్ అకౌంటెంట్‌ల వృత్తి కుడా గౌరవ ప్రదమైనది అని, వారి పట్ల ప్రజల్లో చాల నమ్మకం ఉంది అని, దేశ ఆర్థిక వ్యవస్థ, వ్యక్తిగత ఆర్థిక క్రమశిక్షణలో ప్రజల్లో అవగాహనా కల్పించటంలో సీఏలు ముందుకు రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గన్ను కృష్ణ మూర్తి, ప్రముఖ సర్జన్ డాక్టర్ వినరేష్ కుమార్, ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ ఆర్ మౌనికలను శాలువా, జ్ఞాపిక పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. సన్మాన గ్రహీతలు క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు, ఈ కార్యక్రమంలో రీజియన్ ప్రథమ మహిళా శైలజ వల్లాల, క్లబ్ కార్యదర్శిని గట్టు ధనలక్ష్మి, కోశాధికారి జిడిగం అర్చన, క్లబ్ సభ్యులు నాగ రాణి, సౌజన్య, అర్చన, సంధ్య భవాని, విశాలాక్షి, విజయలక్ష్మి, మంజుల, సత్యవతి పాల్గొన్నారు.

తెలంగాణ గాయకుడు సాయి చందుకు అశ్రునివాళి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ ఉద్యమంలో పాటలతో, ఉర్రూతలూగించిన గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చందుకు, ఎల్కతుర్తి కళాకారుల బృందం, కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, రమేష్, కళావతి దూలం సుధాకర్, అడ్డూరి శ్రీనివాస్ ,జయ, విక్రమ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

వర్షాలు కురవాలని బొడ్రాయికి జలాభిషేకం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలోని మహిళలు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత బొడ్రాయికి జలాభిషేకం చేశారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనప్పటికీ వర్షాలు కురియకపోవడంతో, విత్తనాలు నాటిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం చేసి వర్షాలు కురవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

బిజెపి బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-పాలకుర్తి

బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సూచించారు. బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన యువ సమ్మేళనం ఇంటింటి ప్రచారం కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన బిజెపి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్‌ను హనుమకొండలో సంజయ్ సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని విస్తరింప చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

మంత్రుల పర్యటనల సందర్భంగా ప్రజాసంఘాల నాయకుల అరెస్టులు సిగ్గుచేటు




బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు

నవతెలంగాణ-హన్మకొండ

ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనలు పురస్కరించుకొని వామపక్ష పార్టీల,ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం అత్యంత దుర్మార్గమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. శుక్రవారం రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ అసిఫాబాద్ జిల్లా పర్యటన, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ జిల్లా పర్యటన, ఇతర జిల్లాలలో మంత్రుల పర్యటనల సందర్భంగా ఆయా జిల్లాలలో వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకుల గృహనిర్బంధం చేయడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమన్నారు. పోరాటాలతో, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో పాలకులు నిర్బంధ విధానాలను అనుసరించడం సిగ్గుచేటన్నారు.ఇందుకోసమేనా తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నది. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలను నెరవేర్చడం అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అడ్డుకోవడం అవివేకం తప్ప మరొకటి కాదన్నారు.ఇలాంటి నిర్బంధ విధానాలను అనుసరించిన గత పాలకులకు ఏగతి పట్టిందో తెలుసుకోవాలన్నారు. ఎంతో చైతన్యవంతమైన తెలంగాణ సమాజం ఇలాంటి నిర్బంధ విధానాలను సహించదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అణచివేత విధానాలను విడనాడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పేదోట వెంకటయ్య భార్య పేదోట భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే వెంకటయ్య కు మనోధైర్యం నింపి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటదని అన్నారు.అనంతరం ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వడ్లకొండ ఎంపీటీసీ ఆత్తి రేవతి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీమండల అధ్యక్షుడు జాటో శ్రీనివాస్ నాయక్,ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, వడ్లకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలే రాజు, గ్రామ కోఆర్డినేటర్ జుట్టు కొండ పెద్ద నరసయ్య, గ్రామ వార్డు మెంబర్ పట్టాపురం రాజు, బైరి ఎల్లయ్య, జుట్టు కొండ రమేష్, జుట్టుకొండ రాజు, రావుల బిక్షపతి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్య లచ్చు నాయక్, కత్తుల ఐలయ్య, పోకల శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జూపూడి రంగారావుకు సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన జూపూడి రంగారావు గతకొద్దిరోజులగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న క్రమంలో ఆదివారం స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడు గుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ తదితరులు ఆదివారం పరామర్శించి ఆయనకు మనోధైర్యాన్ని నింపారు.



రోడ్డు పక్కన ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్


పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలో పాలకుర్తి నుండి 7 కిలోమీటర్ల దూరంలో గల రాఘువాపురం స్టేజి పక్కన ట్రాన్సారం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు నుండి పైకి రెండు అడుగుల ఎత్తులో మాత్రమే ఉండడం వల్లఅటువైపున వెళ్లిన మూగజీవాలకు, చిన్న పిల్లలకు, రాత్రిపూట గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్సారానికి తగిలినట్లయితే ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం రోడ్డు విస్తరణ చేసినప్పుడు రోడ్డు పైకి ఎత్తు కావడంతో ట్రాన్సారం భూమికి దగ్గర అయింది. అప్పుడు పట్టించుకోకపోగా గత సంవత్సరం గూడూరు నుండి పాలకుర్తి వరకు గల రోడ్డుకు రెండోసారి బిటి ఫార్మేషన్ చేయడం జరిగింది. అయినను ట్రాన్ఫర్‌ను ఎవరు పట్టించుకోలేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనాను అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్సారమును రోడ్డు పక్క నుంచి తొలగించి దూరంగా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపక్క నుండి ట్రాన్ఫర్ తొలగించాలి
గూడూరు సోమయ్య, రైతు,రాఘవపురం



రోడ్డు పక్కన ట్రాన్సారం చిన్నపిల్లలకు అం దే ఎత్తులో ఉన్న ది. అటువైపు మేకలు, గొర్రెలుఏవైనా మూగజీవాలు ట్రాన్సారానికి తాకి నట్లయితే మత్యువాత పడే అవకాశం ఉంది. అధికారులు వెంటనే స్పందించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. వర్షాకాలం ఎర్త్‌తో కరెంటు వచ్చి ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

లింగంపల్లి మురళి, వాహనదారుడు ,తిరుమలగిరి.



ట్రాన్సారం భూమికి దగ్గరగా ఉండటం వల్ల అటువైపు సమీపంలో నున్నను ఎర్త్ ద్వారా కరెంటు వచ్చి మత్యువాత పడే ప్రమాదం ఉన్నది.రోడ్డు వెడల్పు విస్తరించినప్పుడే ట్రాన్సారం తొలగించి దూరంగా స్థాపించవలసి ఉండే. సంబంధిత కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్లనేట్రాన్సారం వైపు చూడలేదు. ఇప్పటికైనా కరెంటు డిపార్మెంట్ వారు తక్షణమే స్పందించాలి. సంబంధిత అధికారులను వివరణ అడగగా త్వరలోనే ట్రాన్సారం అక్కడినుండి తొలగిస్తామని తెలిపారు.

గల్లీ... గల్లీకీ... గుడుంబా...

ఎక్సైజ్ శాఖ,అధికారులు జాడ ఎక్కడ - మాకు అండదండలు ఉన్నాయి

నవతెలంగాణ-నరసింహుల పేట

నరసింహుల పేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో తండాలలో జోరుగా గుడుంబా జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టింపు లేదని మండల ప్రజలు తండావాసులు ఆరోపిస్తున్నారు. ఏ గ్రామాలను చూసినా ఏ తండాలో చూసినా గల్లీ గల్లీకి గుడుంబా కేంద్రాలు జోరుగా నాటుసారా అమ్ముతున్న అధికారులు మాత్రం అటు కన్నెత్తి చూడటం లేదని పలు సంఘాల మహిళలు ఆరోపిస్తున్నారు. కొంతమంది జీవన ఉపాధి కోసం ఆసరా చేసుకుని గుడుంబా సెలకలలులో గుడుంబా తయారుచేసి గుప్పు సప్పుడుగాకఅమ్ముతున్నారు. మండలంలో ఇంతవరకు గుడుంబా అమ్మిన వారిపై కఠిన చర్యలు లేవు. గుడుంబా ఇంత జరుగుతున్న అధికారులు చర్యలు ఇంతవరకు తీసుకోలేదని విమర్శలు వెళున్నాయి. మండలంలో గుడుంబా తనిఖీలు చేసిన పాపాన లేదు.గుడుంబా తయారు చేసే వాళ్ళు మాకు అధికారులు అండదండలు ఉన్నంత వరకు మమ్ములను ఎవరు ఏమి చేయలేరని ధీమాతో గుడుంబా అమ్మే వారు రెచ్చిపోతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కొన్ని వేల లీటర్ల సారఅమ్ముతున్న పట్టించుకునే నాథుడే లేదు గ్రామాలలో తండాలలో సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఏ బజారు చూసిన నడిరోడ్డు మీద గుడుంబా పెట్టి అమ్ముతున్న కూడా అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదు. యువత గుడుంబా బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువకులు, వృద్ధులు అలవాటు పడి తమ నిండు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాలు తండాలలో విచ్చలవిడిగా గుడుంబా అమ్ముతున్న అధికారులు పట్టించుకోకపోవడం వలన వ్యాపారులు గుడుంబా అమ్ముతున్న అధికారులు మాత్రం తనిఖీలు లేవు ఇప్పటికైనా అధికారులు స్పందించి గుడుంబా అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు మందుల యాకు అన్నారు.